కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179


VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 290 విశాఖపట్నం, 05 సెప్టెంబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## చంద్రుని ఉపరితలంపై మరోసారి సురక్షితంగా ల్యాండ్ అయిన విక్రమ్



అదేంటి.. చంద్రయాన్-3 ల్యాండర్ విక్రమ్ ఆల్రెడీ చంద్రుని ఉపరితలంపైనే ఉంది కదా.. మళ్లీ సురక్షితంగా ల్యాండ్ అవ్వడం ఏంటి? అని టైటిల్ చూసి అనుకుంటున్నారా..! మేటర్ ఏమిటంటే.. ఇస్రో శాస్త్రవేత్తలు తాజాగా విక్రమ్ ల్యాండర్‌పై ఒక చిన్న ప్రయోగం చేశారు. హాప్ ప్రయోగంలో భాగంగా ల్యాండర్‌కు ఆదేశాలు ఇవ్వగా.. అది దాని ఇంజిన్లను మండించింది. సుమారు 40 సెంటిమీటర్ల వరకు గాల్లోకి లేచి, కొద్ది దూరంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఈ ఎక్స్‌పరిమెంట్ విజయవంతమైన నేపథ్యంలో.. విక్రమ్ జాబిల్లిపై మరోసారి సాఫ్ట్ ల్యాండింగ్ అయ్యిందని ట్విటర్ మాధ్యమంగా వెల్లడించింది. విక్రమ్ ల్యాండర్ చంద్రునిపై మరోసారి సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. తన మిషన్‌లో భాగంగా విక్రమ్ ల్యాండర్ నిర్దేశించిన లక్ష్యాలను మించి అద్భుత పనితీరుని ప్రదర్శించింది. ఇది ఇప్పుడు హాప్ ఎక్స్‌పరిమెంట్‌ని విజయవంతంగా పూర్తి చేసింది. మేము ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా విక్రమ్ ల్యాండర్ తన ఇంజిన్లను మండించి.. 40 సెంటిమీటర్ల వరకు గాల్లోకి లేచి, 30 నుంచి 40 సెంటిమీటర్ల దూరంలో సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది" అంటూ ఇస్రో సంస్థ ట్వీట్ చేసింది. ఈ ప్రయోగం తర్వాత అన్ని వ్యవస్థలు సక్రమంగా పని చేస్తున్నాయని తెలిపింది. ర్యాంప్, ఛాస్ట్, ఇల్సా పేలోడ్స్‌ని తిరిగి అమర్చబడ్డాయని వెల్లడించింది. ఈ ప్రయోగం హ్యూమన్ మిషన్స్‌కి పనికొస్తుందని ఇస్రో చెప్పుకొచ్చింది. ఈ ట్వీట్‌కి ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ వీడియోని కూడా జత చేసింది.

ఇదే సమయంలో మరో ట్వీట్‌లో (మిగతా 2లో)

## తెలుగు సాహిత్యానికి ఊపిరిపోయండి : జీవీఎల్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నేటితరంలో తెలుగుభాష పట్ల, తెలుగు సాహిత్యం పట్ల కొంచెం కూడా అభిరుచి లేదని, దానిని పునర్జీవింపచేయాల్సిన బాధ్యత తెలుగు భాషా ప్రేమికులపై ఉందని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. ఆదివారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ప్రఖ్యాత చమత్కార రచయిత నండూరి రామకృష్ణ రచించిన "సామాజిక నిత్య హితోక్తులు-2" వచన కవితా సంపుటిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఆంగ్ల భాషపై మోజుతో యువతరం (మిగతా 2లో)

## ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యపై పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం



సనాతన ధర్మంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కుమారుడు, మంత్రి ఉదయనిధి చేసిన వ్యాఖ్యలపై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సనాతన ధర్మాన్ని దోమల నిర్మూలన చర్యతో పోల్చడం హేయమైన చర్య అని, రాజ్యాంగ విరుద్ధమని వ్యాఖ్యానించారు. హిందువుల మనోభావాలను దెబ్బదీసే విధంగా ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని నేతలు వ్యాఖ్యలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయినిధిని సమర్థిస్తూ కార్తి చిదంబరం చేసిన వ్యాఖ్యలనూ పురందేశ్వరి ఖండించారు.

ఇది (మిగతా 2లో)

## రైల్వే, హెచ్‌పీసీఎల్ సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పర్యావరణ అనుకూల చర్యలను ప్రోత్సహించే లక్ష్యంతో, వాల్తేరు డివిజన్ మరియు హెచ్‌పీసీఎల్, విశాఖ రిఫైనరీ సంయుక్తంగా విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో సోమవారం స్వచ్ఛత మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన డ్రైవ్‌ను నిర్వహించాయి. డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రసాద్ మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇంఛార్జి), విశాఖ రిఫైనరీ రతన్‌రాజ్ స్టేషన్‌లో భారీగా గుమిగూడిన రైల్వే సిబ్బంది మరియు క్లీనింగ్ సిబ్బందికి స్వచ్ఛత మరియు పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.

ఈ చొరవలో భాగంగా, లోకో పైలట్‌లు మరియు రైలు మేనేజర్‌లకు (ట్రైన్ గార్డ్‌లు) పండ్లు పండించే విత్తనాలు (బాదం, నిమ్మకాయ, మామిడి మరియు ఆరెంజ్ వంటివి) కలిగిన సీడ్ బాల్స్ పంపిణీ చేయబడ్డాయి. ఈ వ్యక్తులు తమ రైలు ప్రయాణాల్లో ఖాళీ ప్రదేశాల్లో ఈ సీడ్ బాల్స్‌ను వెదజల్లుతారు. (మిగతా 2లో)

## ఓటరు జాబితా క్రమబద్ధీకరణపై కలెక్టర్ సమీక్ష



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓటర్ లిస్ట్ లో మార్పులు చేర్పులను నిబంధనల మేరకు చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్నారు. సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విశాఖపట్నం జిల్లాలో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డా ఏ.మల్లికార్జున., జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఓటర్ జాబితా నందు మార్పులు చేర్పులకు సంబంధించి ఫారం 6, 7, 8 ప్రకారం ఖచ్చితమైన జాబితాను తయారు చేయాలన్నారు. ఇంటింటి వెరిఫికేషన్ ద్వారా తీసుకున్న అప్లికేషన్లను ఈ నెల 25వ తేది నాటికి ఓటరు జాబితాలో చేరేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు సంబంధించి ఆన్లైన్ లో అప్లోడ్ నిర్వహించేందుకు పత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్వో ఎస్ శ్రీనివాసమూర్తి , ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, ఎస్డీసీలు , ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ స్థాయిలో గంజాయి రవాణా



ఇటీవలే వచ్చిన పుష్ప సినిమా ఓ సంచలనం.. రియాల్టీని మించిన స్థాయిలో సినిమా.. ఎర్రదొంగల కథను కటింకి కట్టినట్లుగా అచ్చుగుద్దినట్లుగా తెరమీద చూపించారు. అయితే ఇప్పుడు అదే తరహాలో స్మగ్లింగ్ చేసేందుకు ప్రయత్నిస్తూ అడ్డంగా దొరికిపోతున్నారు స్మగ్లర్లు. ఎంత తెలివిగా స్మగ్లింగ్ చేసినప్పటికీ పోలీసుల చేతికి చిక్కిపోతున్నారు. అలా పుష్ప తరహాలోనే.. అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను బురిడీ కొట్టిస్తూ పుష్ప సినిమా తరహాలో అక్రమంగా గంజాయిని తరలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టుచేశారు. ఈ వ్యవహారంలో నలుగురిని అరెస్టు చేసి 208 కిలోలు గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

ఇదంతా పెద్ద గేమ్ ప్లాన్.. అయితే వారు వేసిన వ్యూహం అడ్డంగా దొరికిపోయింది. ఏపీ టు మహారాష్ట్ర.. వయా తెలంగాణ సాగిన గంజాయి స్మగ్లింగ్‌కు బ్రేకులు వేశారు స్పెషల్ పోలీసులు. ఈ ముఠాను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పట్టుకుంది. హైవేపై కాకుండా గ్రామీణ ప్రాంతాలను ఎంచుకుని చిన్న చిన్న దారుల్లో ప్రయాణిస్తూ చేరవేయాల్సిన చోటికి పక్కా చేరుకోవాలి. కానీ, కథ అడ్డం తిరిగింది.

వేరే దారిలో ప్రయాణం చేస్తూ విజయనగరం మీదుగా గుంటూరు, మాచర్ల.. ఇక్కడి నుంచి తెలంగాణలోకి రావాలి.. తెలంగాణలోని దేవరకొండ, కల్వకుర్తి, జడ్చర్ల మీదుగా మహారాష్ట్రలోకి ఎంట్రీ ఇవ్వాలి. గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను బయట పెట్టారు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బంది.

ఓ ఖాళీ లారీ ఇలా కిలోమీటర్లు కిలోమీటర్లు చుట్టేస్తోంది. ఎవరికీ అనుమానం రాకుండా దూసుకుపోతోంది. ఆ లారీకి ముందు ఎస్కార్ట్ లో కారు.. ముందు దారిలో పోలీస్ చెకింగ్ ఉందా..? లేదా..? అన్నది కారులో ఉన్న వాళ్లు చెక్ చేస్తు వెళుంటారు. ఏదైనా ఉంటే ముందే హెచ్చరించడం ఇది వారి ప్లాన్. కానీ బెడిసి కొట్టింది.

అడ్డంగా దొరికిన ఈ గాంజాయి పుష్పా గ్యాంగును పోలీసులు ఈజీగా పట్టుకున్నారు. ఈ వివరాలను ఎస్పీ సునీతా రెడ్డి మీడియా తెలిపారు. (మిగతా 2లో)

మా అభిమాన ఆధ్యాత్మిక గురుదేవులు
శ్రీ కందాళ వేంకట సత్యశ్యామ్ గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ కందాళ వేంకట సత్యశ్యామ్ గారు
ఇట్లు
కోటి హనుమాన్ చాలీసా
భక్త మండలి

## నడిచి నరకం నుంచి బయటపడాలని బురద ఎడారిలో వేల మంది అవస్థలు



బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్ జరుగుతున్న బ్లాక్‌రాక్ ఎడారిలో గత శుక్రవారం కురిసిన వర్షం దెబ్బకు నేల బురద మయంగా మారిపోయింది. ఈ నరకం నుంచి బయటపడటానికి వేలాది మంది ప్రజలు నడుచుకుంటూ కిలోమీటర్ల దూరం ప్రయాణం మొదలుపెట్టారు. వీరిలో హాలీవుడ్ సెలబ్రిటీలు కూడా ఉన్నారు.

అమెరికాలోని నెవాడలో బురద మయంగా మారిన బ్లాక్‌రాక్ ఎడారి నుంచి బయటపడేందుకు వేల మంది నరకయాతన పడుతూ నడుస్తున్నారు. బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్‌కు వచ్చి ఇక్కడ చిక్కుకుపోయి ఇబ్బంది పడిన వారిలో హాలీవుడ్ కమేడియన్ క్రిస్‌రాక్, డీజే డిప్లో వంటి ప్రముఖులు కూడా ఉన్నారు. వీరు దాదాపు నాలుగు గంటలపాటు బురదలో నడిచారు. చివరికి ఓ అభిమాని వీరిని తన పికప్ ట్రక్‌లో ఎక్కించుకునేందుకు ముందుకు రావడంతో బయటపడ్డారు. ఈ విషయాన్ని డీజే డిప్లో తన ఇన్‌స్టాలో పంచుకొన్నారు.

ప్రస్తుతం బ్లాక్‌రాక్ ఎడారిలోని బురదపై ప్రయాణించేందుకు వాహనాలను అనుమతించడంలేదు. దీంతో కొందరు మాత్రం సుమారు 6 మైళ్లు బురదలోనే నడుచుకుంటూ ప్రయాణించేందుకు సిద్ధపడ్డారు. బ్లాక్ రాక్ ఎడారి బురదలో వేల మంది చిక్కుకుపోయిన విషయాన్ని ఆదివారం అధికారులు దేశాధ్యక్షుడు జోబైడెన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని శ్వేత సౌధం కూడా ధ్రువీకరించింది. ఆయన కార్యవర్గం స్థానిక అధికారులతో కలిసి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది.

బర్నింగ్ మ్యాన్ నిర్వాహకుల సూచనలను అనుసరించి అక్కడే ఉండిపోయిన వారికి సెల్‌ఫోన్, వైఫై సౌకర్యాలను అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. నడుచుకుంటూ బయటపడేందుకు ప్రయత్నిస్తున్నవారిని ఎక్కించుకోవడానికి కొన్ని బస్సులను నెవాడ సమీపంలోని గెర్లాచ్ వద్ద సిద్ధంగా ఉంచారు. వైద్యపరమైన అత్యవసర పరిస్థితులు నెలకొంటే స్పందించేందుకు వీలుగా వీలైనన్ని ఫోర్-వీల్ డ్రైవ్ వాహనాలను, ఆల్ టెరైన్ టైర్లను సిద్ధంగా ఉంచాలని నిర్వాహకులు కోరారు.

బర్నింగ్ మ్యాన్ ఫెస్టివల్ ప్రతిఏటా బ్లాక్‌రాక్ ఎడారిలో జరుగుతుంది. ఈ ఫెస్టివల్ చివరి రోజున భారీ మనిషిబొమ్మను దహనం చేస్తారు. ఈ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతారు. ఈ ఏడాది ఇన్ని ఇబ్బందులున్నా.. నేటి రాత్రి వాతావరణం అనుకూలిస్తే మనిషి బొమ్మను దహనం చేసే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. సోమవారం ఎండ వస్తే పరిస్థితి కొంచెం మెరుగుపడవచ్చని భావిస్తున్నారు.

## ఆ ఆధారాలుంటే బయటపెట్టాలి

### త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు వస్తాయ్

అమరావతి: నట సార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు స్మారకార్థంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.100 నాణెం కార్యక్రమం నాటినుంచి ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరింత హీటెక్కాయి.. ఈ కార్యక్రమంలో నందమూరి కుటుంబంతోపాటు.. నారా, దగ్గుబాటి కుటుంబాలు పాల్గొన్నాయి. అయితే, రాష్ట్రపతి భవన్ వేదికగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు, ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి.. బీజేపీ జతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ కావడం రాజకీయాల్లో సంచలనంగా మారింది. ఫొటో బయటకు వచ్చిన తర్వాత పొత్తులు గురించే చర్చ జరిగినట్లు చర్చ జరిగింది. అయితే, ఈ వ్యవహారంపై ఏపీ అధికారపార్టీ వైసీపీ.. అటు టీడీపీ, ఇటు బీజేపీని టార్గెట్ చేస్తూ పలు విమర్శలు చేసింది. దగ్గుబాటి పురంధేశ్వరి.. చంద్రబాబుకు అనుకూలంగా పనిచేస్తున్నారంటూ వైసీపీ విమర్శించింది. అంతేకాకుండా.. రాష్ట్రపతి భవన్ వేదికగా రాజకీయ చర్చలేంటి ఫైర్ అయింది. అయితే.. ఈ వ్యవహారం కొన్ని రోజులనుంచి నడుస్తూనే ఉంది. ఈ క్రమంలోనే చంద్రబాబుకు అనుకూలంగా పురంధేశ్వరి పనిచేస్తున్నారన్న ఆరోపణలపై బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి స్పందించారు.

చంద్రబాబుకు అనుకూలంగా పురంధేశ్వరి పనిచేస్తున్నారని ఆరోపణలు చేసేవారు దానికి సంబంధించిన ఆధారాలు బయటపెట్టాలంటూ బీజేపీ నేత, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం వీరులపాడు మండలం పొన్నవరంలో "నా మట్టి- నా దేశం" కార్యక్రమంలో సుజనా చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ చేస్తున్న విమర్శలపై ఫైర్ అయ్యారు. ఆ ఆరోపణలు చేయడం కాదని.. ఆధారాలుంటే బయటపెట్టాలంటూ డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా చంద్రబాబుకు ఐటీ నోటీసుల విషయం గురించి స్పందించేందుకు సుజనా చౌదరి నిరాకరించారు. తనకు ఆ విషయం తెలియదంటూ స్పష్టం చేశారు. పొత్తుల విషయంలో బీజేపీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి అనుకూలంగా తాము నడుచుకుంటామని అన్నారు. త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు మంచి రోజులు వస్తాయన్నది తమ నమ్మకమని సుజనా చౌదరి తెలిపారు.

## పరిపాలనా అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి




**విజయనగరం:** క్షేత్రస్థాయిలో పని చేసే పంచాయతీ కార్యదర్శులు అన్ని రకాల పరిపాలనాపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అప్పుడే సమర్థవంతంగా పని చేయగలమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శిక్షణ సంస్థ(ఏపీ ఎస్.ఐ.ఆర్.డి డైరెక్టర్ జె. మురళీ సూచించారు. ఉమ్మడి జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న రిఫ్రెషర్ రెండో దశ శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశం మందిరంలో సోమవారం ప్రారంభమయ్యింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.ఐ.ఆర్.డి. డైరెక్టర్ జె. మురళీ ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించి పలు అంశాలపై మాట్లాడారు.

పంచాయతీ రాజ్ చట్టం, 73వ రాజ్యాంగ సవరణ, ఇతర న్యాయపరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పరిపాలనా పరమైన అంశాలను క్షుణ్ణంగా అవగతం చేసుకోవాలని అప్పుడే సమర్థవంతమైన రీతిలో సేవలు అందించగలమని పేర్కొన్నారు. జిల్లా ఆఫీస్ మాన్యువల్, ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, లేఅవుట్ల అనుమతులు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, స్వామిత్వ, డ్రాఫ్టింగ్ తదితర అంశాలపై సోమవారం శిక్షణ అందించగా సంబంధిత అంశాలపై లోతైన విశ్లేషణ చేస్తూ తన అనుభవాలను డైరెక్టర్ జె. మురళీ పంచాయతీ కార్యదర్శులతో పంచుకున్నారు. కింది స్థాయి నుంచి జిల్లా, ఆ పై స్థాయి వరకు పరిపాలనా అంశాల్లో జరిగే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రభుత్వం జారీ చేసే జీవోలు, మెమో సర్క్యులర్ల గురించి తెలుసుకోవాలని హితవు పలికారు. ఇలాంటి శిక్షణల ద్వారా ప్రత్యేకమైన నైపుణ్యం పెరుగుతుందని, ఎన్నో కొత్త విషయాలు తెలుస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవటం ద్వారా పరిణితి సాధించి ఉత్తమ సేవలందించాలని ఆయన హితవు పలికారు. న్యాయ పరమైన అంశాలు, కేసులను అధ్యయనం చేయాలని నిబంధనకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సీఈవో రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రాజా పరిపాలనా పరమైన పలు అంశాలపై పీపీటీ ద్వారా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే పరిస్థితులు ఎదుర్కొనే తీరు గురించి సోదాహరణంగా వివరించారు. వారి అనుభవాలను పంచాయతీ కార్యదర్శులతో పంచుకున్నారు. రెండో దశ రెసిడెన్షియల్ శిక్షణకు విజయనగరం జిల్లా నుంచి 150 మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 100 హాజరవుతున్నారని ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 9వ తేదీ వరకు జరుగుతుందని జడ్పీ సీఈవో తెలిపారు.

కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాజ్ కుమార్, డీపీఓ శ్రీధర్ రాజా, శిక్షకులు, పంచాయతీ రాజ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ తమిళనాడులో ఉనికిని విస్తరించేందుకు చర్యలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ తమిళనాడులో తన ఉనికిని విస్తరించేందుకు చర్యలు చేపట్టిందని కేంద్ర మంత్రి నారాయణన్ టీ రాణే కౌన్సిల్‌పై విశ్వాసం వ్యక్తం చేశారు. వెనుకబడిన పారిశ్రామికవేత్తలకు పథకాల ప్రయోజనాలను అందించడం, కొత్త పారిశ్రామికవేత్తల కోసం ప్రభుత్వ సంస్థలతో కలిసి పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ఎంఎస్ఎంఈ బిజినెస్ స్కేల్ అప్ సమ్మిట్‌ను చెన్నై క్రౌన్ ప్లాజా హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగాన్ని ప్రోత్సహించడానికి కౌన్సిల్ ప్రయత్నాలను ప్రశంసించారు. గౌరవనీయులైన ప్రధానమంత్రి దూరదృష్టితో కూడిన నాయకత్వంలో 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి తన శాఖ అద్భుతమైన కృషి చేస్తోందన్నారు.

ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ ప్రమోషన్ కౌన్సిల్ నేషనల్ ఛైర్మన్ డాక్టర్ ఈ ముత్తురామన్ మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగం విస్తరణకు విపరీతమైన అవకాశం ఉందన్నారు. వృద్ధికి అపరిమిత సంభావ్యతను కలిగి ఉందన్నారు. నిరుద్యోగం, గ్రామీణ ఆర్థిక స్థిరమైన వృద్ధి వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. గ్రామీణ బ్లాక్, పంచాయతీ స్థాయిలో అవగాహన కల్పించి, పథకాలు, విధానాలను రూట్ లెవల్ వరకు తీసుకెళ్తే త్వరలోనే ఫలాలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ చౌదరి, విమల్‌చంద్ ఎస్ - నేషనల్ డైరెక్టర్, డి. హేమమాలిని - నేషనల్ డైరెక్టర్, ఎం.వి. చౌదరి - ఛైర్మన్, అరుణ్ సురేష్ - వైస్ ఛైర్మన్, ఫ్రాంక్లిన్ M. - రాష్ట్ర డైరెక్టర్, విశాల్ కుమార్ - రాష్ట్ర డైరెక్టర్, హరీష్ కె A. - రాష్ట్ర డైరెక్టర్, M. వసంత్ రాజన్ - రాష్ట్ర డైరెక్టర్, సోమదుందరం మణికందన్ - రాష్ట్ర డైరెక్టర్, మనోజ్ కృష్ణ - కార్యనిర్వాహక సభ్యుడు, రేణి ప్రియ - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చార్లెస్ - ఎగ్జిక్యూటివ్ మెంబర్, శివ్ - ఎగ్జిక్యూటివ్ మెంబర్, సుగంటి సుందర్ - ఎగ్జిక్యూటివ్ మెంబర్, బాలసరనన్ - ఎగ్జిక్యూటివ్ మెంబర్, నటేష్ రామసామి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, కె.ఎస్. రెడ్డి తదితర పాల్గొన్నారు.



మంగళవారం 05-09-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్షరుతువు
శ్రావణ మాసం

**తిథి : బ. షష్టి రా. 08.33**
**నక్షత్రం : భరణి ప. 02.43**
**వర్జ్యం : రా. 02.42 ల 04.16**

## ఏపీలో భక్తి ఎక్కువ అందుకే అక్కడ అభివృద్ధి, ఆనందం



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ సహజ వనరులు కలిగిన రాష్ట్రమని కేంద్రమంత్రి శర్బానంద సోనోవాల్ అన్నారు. విశాఖ పోర్టులో అంతర్జాతీయ క్రూయిజ్ టెర్మినల్, 600 ట్రక్ పార్కింగ్ టెర్మినల్, కవర్డ్ స్టోర్ షెడ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సోనోవాల్ మాట్లాడుతూ.. విశాఖ పోర్టు దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు.

"సాగరమాల కార్యక్రమంలో భాగంగా పోర్టులను ఆధునీకరిస్తున్నాం. పోర్టుల కేంద్రంగా పారిశ్రామిక అభివృద్ధి చేపట్టాం. ప్రపంచ స్థాయి సౌకర్యాలతో టెర్మినల్ సేవలు ప్రారంభించాం. విశాఖలో కాలుష్యం నియంత్రించే ప్రక్రియ చేపట్టాం. కాలుష్య నియంత్రణలో భాగంగానే కవర్డ్ స్టోరేజ్ షెడ్‌ను ఏర్పాటు చేశాం. ఏపీలో భక్తి ఎక్కువ.. భక్తి ఉన్న చోట అభివృద్ధి, ఆనందం ఉంటుంది" అని కేంద్రమంత్రి వ్యాఖ్యానించారు.

## రెండు గంటల్లో 61 వేల పిడుగులు

### 12 మంది మృతి

ఒడిశాలో అసాధారణ పరిస్థితి నెలకొంది. రెండు గంటల వ్యవధిలో 61 వేల పిడుగులు పడ్డాయి.

భువనేశ్వర్: రెండు గంటల వ్యవధిలో ఆయా ప్రాంతాల్లో 61 వేల పిడుగులు పడడంతో 12 మంది దుర్మరణం చెందారు. ఈ అసాధారణ పరిస్థితి ఒడిశాలో చోటు చేసుకుంది. రాష్ట్ర స్పెషల్ రిలీఫ్ కమిషనర్ సత్యబ్రతా సాహు వెల్లడించిన వివరాల ప్రకారం..

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాల కారణంగా భారీగా పిడుగులు పడ్డాయి. శనివారం రెండు గంటల వ్యవధిలో 61 వేల పిడుగులు పడటంతో.. ఆయా ప్రాంతాల్లో 12 మంది మృతి చెందగా.. 14 మంది గాయపడ్డారు. సెప్టెంబరు 7 వరకు ఇవే పరిస్థితులు కొనసాగే అవకాశం ఉన్నట్లు భారత వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం 48 గంటల్లో అల్పపీడనంగా మారవచ్చని పేర్కొంది. ఈ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడొచ్చని హెచ్చరించింది. మరో వారం పాటు ఈ పరిస్థితి కొనసాగే అవకాశం ఉండడంతో.. ఆయా ప్రాంతాల్లో ఎల్లో అలర్టు జారీ చేశారు. "పిడుగుపాటు వల్ల గజపతి, జగత్‌సింగ్‌పూర్, పూరీ, బలంగీర్ తదితర జిల్లాల్లో 12 మంది మరణించారు. పలు జిల్లాల్లో పశువులు కూడా మృత్యువాత పడ్డాయి" అని సాహు వెల్లడించారు. బాధిత కుటుంబాలకు రూ.4 లక్షలు నష్టపరిహారం అందజేయనున్నట్లు తెలిపారు. సుదీర్ఘ విరామం తర్వాత రుతుపవనాలు సాధారణ స్థితికి చేరుకున్నప్పుడు ఇలాంటి పిడుగులు లేదా మెరుపులు ఏర్పాడతాయని వాతావరణ శాస్త్రవేతలు తెలిపారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### చంద్రుని ఉపరితలంపై మరోసారి సురక్షితంగా ల్యాండ్ అయిన విక్రమ్

ఇస్రో కీలక అప్డేట్ ఇచ్చింది. విక్రమ్ ల్యాండర్ నేడు 08:00 గంటలకు స్లీప్ మోడ్‌లోకి వెళ్లనుందని.. అంతకుముందు ఛాస్ట్, రంభ-ఎల్‌పీ, ఇల్సా పేలోడ్స్ కొత్త ప్రాంతంలో ప్రయోగాలు నిర్వహిస్తాయని.. సేకరించిన డేటాను భూమికి చేరవేస్తాయని తెలిపారు. ప్రస్తుతానికి పేలోడ్స్ స్విచ్ ఆఫ్ చేయబడ్డాయని, ల్యాండర్ రిసీవర్స్ మాత్రం ఆన్‌లోనే ఉంచడం జరిగిందని ఇస్రో పేర్కొంది. సోలార్ పవర్ తగ్గి, బ్యాటరీ అయిపోయాక.. ప్రజ్ఞాన్ రోవర్ పక్కనే ల్యాండర్ నిద్రలోకి జారుకుంటుందన్నారు. సెప్టెంబర్ 22వ తేదీన ఈ రెండూ తిరిగి మేల్కొంటాయని ఆశిస్తున్నామని ఇస్రో ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ ట్వీట్‌కి హోప్ ఎక్స్‌పరిమెంట్‌కి ముందు, ఆ తర్వాత ల్యాండర్ ఇమేజర్-1 కెమెరా తీసిన ఫొటోలను జోడించింది.

### తెలుగు సాహిత్యానికి ఊపిరిపోయిండి : జీవీఎల్

తెలుగును పూర్తిగా విస్మరిస్తోందని, మాతృభాషను కాపాడుకోవాలనే ధ్యాస వారిలో లేదని, తమ వ్యక్తిగత పురోభివృద్ధికి తెలుగుభాష ఎందుకూ ఉపయోగపడదనే భావన వారిలో నెలకొందని, అందుకు తగినట్లుగానే పాఠశాలలు, ప్రభుత్వాలు వారిని ఆంగ్లంవైపు ప్రోత్సహిస్తున్నాయని, ఇది చాలా విచారించదగిన విషయమని అన్నారు. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే మరొక 100 సంవత్సరముల తరువాత తెలుగుభాష సమాజం నుండి మాయమవుతుందని అన్నారు.

భారతదేశంలో హిందీ మాట్లాడేవారి సంఖ్య అత్యధికంగా ఉండగా, తెలుగు మాట్లాడేవారు రెండవ అత్యధిక సంఖ్యను పోషిస్తున్నారని ఇది ఒక రకంగా ఎంతో గర్వకారణమని అన్నారు. తెలుగు భాషా పండితులు, సాహితీవేత్తలు వివిధ కార్యక్రమాలతో తెలుగు భాష యొక్క తీయదనాన్ని, ఔన్నత్యాన్ని సమాజంలో ప్రసరింపచేయాలని, అందుకుతగినట్లుగా ఎన్నో రచనలు జరగాలని, ఇటువంటి కార్యక్రమాలకు తనవంతు సహాయంగా ఏదైనా చేయడానికి తానుసిద్ధంగా ఉన్నానని జీవీఎల్ అన్నారు. నేటి సమాజంలో కవితలు, కథలు, సూక్తులు వంటివి రాజకీయ నాయకులను సహితం చైతన్యపరచగలిగేలా ఉండాలని, నండూరి రామకృష్ణ రచించిన హితోక్తులు రాజకీయ నాయకులు తప్పనిసరిగా చదివి వాటిని తమ జీవితంలో అమలు చేస్తే ప్రజలు హర్షిస్తారని అన్నారు. పుస్తకం ముద్రించడం, దానిని ఉచితంగా పాఠకులకు పంచడం ఎంతో అభినందనీయమని రామకృష్ణను ఆయన ప్రశంసించారు. పుస్తకం తొలిప్రతిని ప్రముఖ సామాజికవేత్త ఎ.హెచ్.ఎస్.వెంకట్రావుకు ఆయన అందించారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ విశ్రాంత తెలుగు శాఖాధిపతి ఆచార్య కోలవెన్ను మలయవాసిని ఈ పుస్తకంపై చక్కటి సమీక్ష చేశారు. వివిధ అంశాలను ఎప్పటికప్పుడు వచన కవిత్వం రూపంలో వ్రాస్తూ వాటికి సంక్షిప్తరూపం సృష్టించి కొంతకాలం తరువాత వాటన్నింటినీ క్రోడీకరించి ఒక పుస్తకంగా తీసుకురావడం ఈ రోజులలో అసాధారణమైనవిషయమని నండూరి రామకృష్ణ ఇప్పటివరకు అనేక పుస్తకాలను ఈ విధంగా రచించి, ప్రచురించి వితరణ చేయడం వల్ల వారికి సరస్వతీదేవి కటాక్షం లభిస్తుందని ఆశీర్వదించారు.

ఆదిత్య కళాశాల తెలుగు భాషోపన్యాసకులు మల్లాది సోమేశ్వరశర్మ నండూరి విరచిత నిత్య హితోక్తులు పుస్తకం నుండి కొన్ని అంశాలను చదివి విశ్లేషించారు. బుల్లయ్యకళాశాల తెలుగు ఉపన్యాసకులు సుబ్బారావు ఈ గ్రంథం నుండి వివిధ వ్యవహారాలపై రచయిత చేసిన వచన కవిత్వాన్ని సుదీర్ఘంగా విశ్లేషించారు. రచయితను అభినందించారు.

గ్రంథ రచయిత నండూరి రామకృష్ణ మాట్లాడుతూ తాను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో మార్కెటింగ్ శాఖాధికారిగా పనిచేశానని, ఈ సందర్భంగా అనేక రకాల వ్యక్తులతో పరిచయ బాంధవ్యాలు ఏర్పడ్డాయని, భిన్న మనస్తత్వాల మనుష్యులతో సంభాషించినప్పుడు కలిగిన భావాలను ఎప్పటికప్పుడు వచన కవిత్వంగా వ్రాసేవాడినని, ఈరోజు తాను విశ్రాంత అధికారిగా ఉన్నప్పటికీ నిత్యం సమాజంలో జరుగుతున్న అనేక వ్యవహారాలను సమీక్షించి వాటిపై కవితలు వ్రాస్తున్నానని, వాటిని తన శ్రేయోభిలాషులైన కొందరు భాషాభిమానులకు పంపించి వారి స్పందనను తెలుసుకొని అటువంటి వాటిని క్రోడీకరించి ఇటువంటి పుస్తకాలుగా ముద్రించి వాటిని వితరణ చేస్తున్నానని, ఇది కేవలం సమాజంపట్ల తన బాధ్యతగా మాత్రమే భావించాలని కోరారు. జీవీఎల్ నరసింహారావు వంటి విద్యావంతులు, ప్రతిభావంతులు రాజకీయాలలో అరుదుగా ఉంటారని, అటువంటి ఉన్నత మనస్తత్వం కలిగిన నాయకులు తన పుస్తకాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉందని కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యపై పురందేశ్వరి తీవ్ర ఆగ్రహం

రాజ్యాంగ విరుద్ధం. అదే వేదికపై ఉన్న తమిళనాడులోని హిందూ మతపరమైన, ధర్మాదాయ సంస్థలకు బాధ్యత వహించే పీకే శేఖర్‌బాబు ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మౌనంగా ఉండిపోవడం దేనికి సంకేతం? సనాతన ధర్మాన్ని విచ్ఛిన్నం చేయడమే 'ఇండియా' కూటమి ఉద్దేశమని కాంగ్రెస్ తమిళనాడు అధ్యక్షుడు పేర్కొన్నారు. ఈ చర్యలు దేశంలోని హిందూ సమాజాన్ని ఆందోళనకు గురిచేస్తున్నాయి' అని ఎక్స్ లో పోస్ట్ చేశారు.

విపక్ష కూటమికి ఇండియా అని పేరు పెట్టుకోవడానికి కనీస నైతిక హక్కు లేదన్నారు. 2010 సంవత్సరంలో హిందూ సంస్థలను లష్కరే తొయిబా సంస్థతో రాహుల్ గాంధీ పోల్చిన విషయాన్ని పురందేశ్వరి గుర్తు చేశారు. ఇది చాలా దారుణమని చెప్పారు.

### రైల్వే, హెచ్‌పీసీఎల్ సంయుక్తంగా పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ

ఈ నోబుల్ మిషన్‌లో హెచ్‌పీసీఎల్ విశాఖ రిఫైనరీ వాల్టెయిర్ డివిజన్‌తో భాగస్వామ్యం కలిగి ఉంది. విత్తన బంతి, ఈ విత్తన బంతుల్లోనే ఎరువును కలిగి ఉండటం వలన వర్షాకాలంలో బంజరు భూములలో నాటినప్పుడు ఈ విత్తనాలు ఎదుగుదలను సులభతరం చేయడానికి రూపొందించబడింది.

ఈ సందర్భంగా డిఆర్‌ఎం సౌరభ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడం, భూతాపాన్ని తగ్గించడం, కాలుష్యాన్ని తగ్గించడం వంటి విస్తృత ప్రయత్నంలో భాగమే ఈ విశిష్ట ఆలోచన అని అన్నారు. ఇది వాల్టెయిర్ డివిజన్ మరియు హెచ్‌పీసీఎల్, సంయుక్తంగా నిర్వహించే స్వచ్ఛతా మిషన్‌తో పొత్తు పెట్టుకుంది.

పర్యావరణ సమస్యలను పరిష్కరించడానికి మరియు స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి రైల్వే డివిజన్ మరియు కార్పొరేట్ భాగస్వామి మధ్య సహకార విధానాన్ని ఈ చొరవ ఉదాహరణగా చూపుతుందని ఈడీ, హెచ్‌పీసీఎల్ తెలిపింది.

ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మెకానికల్ ఇంజనీర్ ఎస్.కె. పాత్ర, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ ఎం.చక్రవర్తి, స్టేషన్ మేనేజర్ శ్రీమతి అరుణ కుమారి, హెచ్‌పీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ జి.కిరణ్ కుమార్ మరియు హెచ్‌పీసీఎల్ పీఆర్వో ఎం. కాశీ నరసింహం పాల్గొన్నారు. ఇతరులలో

డిఆర్‌ఎం సౌరభ్ ప్రసాద్ మరియు ఈసీ రతన్‌రాజ్ సీడ్ బాల్స్‌ను లోకో పైలట్‌లు మరియు రైలు మేనేజర్‌లకు పంపిణీ చేశారు. విశాఖ రైల్వేస్టేషన్‌లోని క్లీనింగ్ సిబ్బందికి స్వచ్ఛతా కిట్‌లను అందించారు.

### భారీ స్థాయిలో గంజాయి రవాణా

నిందితుల దగ్గరి నుంచి కోటి రూపాయల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సునీతా రెడ్డి వెల్లడించారు. కారులో ఉన్న ముగ్గురు, లారీలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు. మాదాపూర్ డ్రగ్స్ కేసులో అరెస్టైన వారిని కస్టడీలోకి తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

విజయనగరం నుంచి మహారాష్ట్రకు లారీలో గంజాయి తరలిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 208 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. టీఎస్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (టీఎస్ఎన్ఏబీ) అధికారులు , పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి పథకం ప్రకారం నిందితులను పట్టుకున్నారు. ఈ మేరకు టీఎస్ ఎన్వైఏబీ ఎస్పీ సునీతారెడ్డి వివరాలు వెల్లడించారు.

# విశాఖ సమాచారమ్

మంగళవారం 05-09-2023


## పలచబడుతున్నమానవ సంబంధాలు

హద్దులు గీస్తున్న హెూదా , డబ్బులు, అహం ,ఈర్ష్య ముప్పై ఏళ్లగా కుటుంబ సంబంధాలు మానవ సంబంధాలు లో వస్తున్న మార్పులను చాలా దగ్గరగా చూస్తూ వచ్చాము.

పెద్దగా ఆస్తులు..చెప్పుకోదగ్గ ఆదాయ వనరులు.. సమాజంలో హెూదా.. సౌకర్యాలు సౌఖ్యాలు పెద్దగా లేని రోజుల్లోనే మనుషుల మధ్య ఆప్యాయత అనుబంధాలు చక్కగా (చిక్కగా )ఉండేవి.

ఒకరికి ఒకరు చేదోడుగా.. నిజాయితీగా అరమరికలు లేని సంబంధాలు కొనసాగించారు.

ఉన్నంతలో తృప్తిగా ఉన్నారు.. కష్టానికి సుఖానికి ఒకరికొకరు కలుసుకోవడం.. అందరం దగ్గర వాళ్ళం అనే అనుభూతి పుష్కలంగా ఉండేది.

కుటుంబంలో ఎవరి పిల్లలు అయినా ఏదైనా సాధిస్తే అది కుటుంబం మొత్తం ఉమ్మడిగా సంతోషం వ్యక్తం చేసేవారు.

మా మనవడు లేదా మనవరాలు..అని తాతలు.. మా మేనకోడలు లేదా మేనల్లుడు అని అమ్మమ్మ ఇంటివారు నానమ్మ ఇంటి వారు అందరూ గర్వంగా చెప్పుకునే వారు కానీ ఎప్పుడైతే 1983-84 నుంచి కార్పొరేట్ కాలేజ్ సంస్కృతి పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే ఒక్కొక్కరు పిల్లలను చదివించడానికి priority ఇవ్వడం మొదలైందో.. ఎప్పుడైతే పిల్లలు కూడా ఒకరికి మించి ఒకరు అవకాశాలు అందిపుచ్చుకుంటూ.. కెరీర్ సృష్టించుకోవడం మొదలైందో..ఈ సంబంధాల్లో కూడా compitetion మొదలైంది... పిల్లలో ఈర్ష్య, పెద్దల్లో అసూయ..

మొదట్లో success అయిన వారే కుటుంబాలలో మిగిలిన వారికి మార్గనిర్దేశనం చేసే వారు.. మిగిలిన వారికి అరమరికలు లేకుండా అండదండలు అందించే వారు.. తాము ఎదగడంతో పాటు తమ వారు కూడా ఎదగడం కోసం సహాయ పడ్డారు.

కానీ ఎప్పుడైతే సర్వీస్ సెక్టార్ ప్రాముఖ్యత పెరగడం మొదలైందో.. ఎప్పుడైతే వేగంగా కెరీర్ దొరకడం మొదలైందో.. వేగంగా కుటుంబాల ఆర్థిక స్థితిగతులు మారడం మొదలైందో అంతకు ముందు కన్నా జీవితంలో సౌఖ్యాలు.. విలాసాలు.. పెరిగాయో ఎందుకో మనుషుల వ్యక్తిత్వం మరింత పరిణతి చెందాల్సిన దగ్గర రివర్స్ లో కుంచించుకు పోవడం మొదలైంది పక్కాగా సంబంధాలు పలుచపడటం మొదలైంది.... అంతా కమర్షియల్ అయిపోయింది.

ఏ ఇద్దరు కలిసినా తమ పిల్లలు సాధించిన విజయాలు.. కొన్న ఆస్తులు.. చేయించుకున్న నగలు.. వారు పొందుతున్న సాలరీ ప్యాకేజ్.. వారు పొందుతున్న కంఫర్ట్ గురించి తప్ప. వెనుకటి రోజుల్లో లాగా ఆప్యాయంగా నోరారా పలకరించు కోవడమేతగ్గిపోయింది. పలకరించుకున్నా ఏదో మొక్కుబడిగానే అనాటి రోజుల్లో ఇంట్లో కీడు జరిగినా..శుభకార్యం జరిగినా కనీసం 10 మంది చుట్టాలు వారం పది రోజుల ముందు నుంచే వచ్చి ఉండేవారు. తరువాత కూడా ఇంకో వారం రోజులు ఉండేవారు.

రాత్రి పూట ఆరుబయట మంచాలు వేసుకుని పొద్దుబోయిందాక చక్కగా కబుర్లు చెప్పుకుంటూ పడుకునే వారు.

ఇప్పుడు ఎంత దగ్గర వారి కార్యక్రమం అయినా.. చేసే వారు కూడా అప్పో సొప్పో చేసి పక్క వాడి కన్నా ఘనంగా చేయాలి అని చూపించే శ్రద్ధ మన వాళ్ళను దగ్గరగా నిలుపుకుందాము అని మర్చిపోతున్నారు.

అటెండ్ అయ్యే వారు కూడా తమ అతిశయం చూపించుకోవడానికి.. తమ స్థితిలో వచ్చిన మార్పు చూపించుకోవడనికి ఇస్తున్న ప్రయారిటీ పారదర్శక సంబంధాల కి ఇవ్వడం లేదు.. చాలా మొక్కుబడిగా ఆహ్వానాలు హాజరులు మిగిలిపోతున్నాయి.

అందరికి పిల్లలు దూరంగా ఉంటున్నా.. ఇరుగు పొరుగు నే ఉంటున్న రక్త సంబంధీకులు తో కూడా ఆత్మీయ అనుబంధాలు ఉంచుకోవడం లేదు.

నిష్కారణంగా చిన్న చిన్న కారణాలు తోనే విపరీతమైన అహం అతిశయం తో వ్యవహరిస్తూ.. అందరికి అందరూ గిరిగీసుకుని బతకడానికి అలవాటు పడుతున్నారు.

వయసు పెరిగే కొద్దీ ఓర్పు సహనం పెరగాల్సిన దగ్గర అసూయ ద్వేషాలు పెంచుకుంటున్నారు.

నూటికి 90% కుటుంబాలలో పిల్లలు దూరంగానే వుంటున్నారు.. వీళ్లకు పెద్ధతనం.. ఒంటరి తనం.. అనారోగ్య సమస్యలు.. మనిషి తోడు అవసరం.

అయినా కొద్దిపాటి కూడా సర్దుబాటు ధోరణితో ఉండడం లేదు.. విపరీతమైన స్వార్థం పక్క వాడి నీడ కూడా సహించడం లేదు.

దగ్గరి వాళ్ళ మధ్య కూడా గొడవలు. మాట్లాడుకోక పోవడం.. షరా మాములు అయిపోయింది

సినిమా లో రాసిన ఓ చక్కని డైలాగ్ గుర్తుకొస్తుంది.

""మనం బాగున్నప్పుడు లెక్కలు చూసుకుని... కష్టాల్లో ఉన్నప్పుడు విలువలు మాట్లాడకూడదు"

వీలైతే మనం బాగున్నప్పుడు కూడా అందరితో కలిసి ఉండాలి మన వారికీ అవసరమైన సహాయం అందించాలి

చాలా కుటుంబాలలో ఇప్పటికే మనుషులు పలచబడ్డారు.

వలసలు పుణ్యాన.. గత 60-70 సంవత్సరాలుగా అనుసరిస్తూ వచ్చిన ఫ్యామిలీ ప్లానింగ్ వల్ల ఇప్పటికే కుటుంబాల సైజ్ తగ్గిపోయింది

దానికి తోడు కేవలం కూడూ గుడ్డా కూడా పెట్టని ఈ అడ్డు గోడలు పర్యవసానం బాధాకరమైన విషయం ఏంటంటే ఒక వేళ పిల్లలు కజిన్స్ మన రూట్స్ కాపాడుకుందాం అనుకున్నా..రిలేషన్స్ లో ఎమోషన్ ఉంచుకుందాము అనుకున్నా మెజారిటీ కుటుంబాలలో పెద్ద వాళ్ళు దూరిపోయి అగాధం పెంచుతున్నారు.

చిన్నప్పటి మా రోజులే బంగారపు రోజులు అనిపిస్తున్నాయి. నేడు పిల్లలకు అసలు కుటుంబ సంబంధాలు పరిచయం చేయడం ఇన్వాల్వ్ చేయడం ఎప్పుడైతే తగ్గిపోయిందో రేపటి రోజున మన తరువాత మన పిల్లలకు మన అనే వారే లేని.. మిగలని పరిస్థితి సృష్టిస్తున్నాము. నీ ఇంటికి వస్తే ఏమి పెడతావు? నా ఇంటికి వస్తె ఏమి తెస్తావు అన్న భావన నుంచి కొద్దిపాటి అయినా మార్పు చెందాలి. అందరూ కొద్దిగా ఆలోచించండి.. మన కుటుంబాల్ని మనమే ఎడం చేసుకుంటూ.. మనలో మనమే దూరం పెంచుకుంటూ ఇంకా సమాజం నుంచి మనం ఏమి ఆశిస్తాము. ఎవ్వరికీ వారు గుండెల మీద చేయి వేసుకుని చెప్పండి.. మన చిన్ననాడు మనం ఏమేమి పొందాము నేడు మన పిల్లలకు ఏమేమి దూరం చేస్తున్నాము? ఇప్పటికే చాలా మంది పెద్దవారు వెళ్ళిపోయారు.. మనకి ఎంత టైం వుంటుందో తెలియదు. మనం సక్రమంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే కనీసం మన వాళ్ళ దగ్గర అయినా పనికిమాలిన అహం, అతిశయం, వదిలి వేద్దాం.

## కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఎమ్మార్వోకి వినతిపత్రం



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** నియోజకవర్గంలో గల రాంబిల్లి మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం రాంబిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గత నెల 30 నుండి నేటి వరకు మండలంలో అనేక గ్రామాల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న, ప్రజా వ్యతిరేక విధానాలైనటువంటి నిత్యవసర వస్తువుల ధరలు, కరెంటు చార్జీలు, పెట్రోల్ డీజిల్ వంట గ్యాస్ ధరలు పెంపును వ్యతిరేకిస్తూ, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని, నేవీ నిర్వాసితులకు పెండింగ్ ప్యాకేజీలు చెల్లించాలని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలకు మెరుగైన వైద్యం అందించాలని, సంతకాల సేకరణ చేసి సోమవారం నాడు తాసిల్దార్ భాగ్యవతి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల శాఖ కార్యదర్శి జి. దేవుడు నాయుడు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో వైసిపి అధికారం చేపట్టిన నాటి నుండి ప్రజలపై నిత్యం భారాలు వేస్తూ ప్రజలను అనేక ఇబ్బందులు గురి చేస్తున్నాయని వండిపడ్డారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ, కనీసం రెండు లక్షలు ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు.గ్రామాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, ఎప్పటికీ పదిమంది వరకు చనిపోయారని దేవుడు నాయుడు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అనేక గ్రామాల్లో ఏళ్ల తరబడి ప్రభుత్వ భూములు సాగు చేసుకుంటున్న పేదలకు, డి పట్టాలు మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు,సిహెచ్ శివాజీ, ఆర్.రాంబాబు,సి.హెచ్. అప్పలరాజు, సి.హెచ్. నూకన్నా, నూకరాజు,సి.హెచ్ రామకృష్ణ,వై. రాము,ఈ. గంగాధర్, సత్తిబాబు, రామ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## "జగనన్న కు చెబుదాం"కు 91 వినతులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** "జగనన్నకు చెబుదాం"కు 91 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "జగనన్నకు చెబుదాం(స్పందన)" కార్యక్రమంలో జివిఎంసి కమిషనర్ తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "జగనన్న కు చెబుదాం" లో మొత్తం 91 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 14, మూడువ జోన్ కు 19, నాల్గవ జోన్ కు 6, ఐదవ జోన్ కు 12, ఆరువ జోనుకు 14, ఎడవ జోన్ కు 1, ఎనిమిదివ జోన్ కు 7, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 18 ఫిర్యాదులు, మొత్తం 91 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో పరిపాలన %డ% అక్కౌంట్స్ కు 6, రెవెన్యూ కు 9, పబ్లిక్ హెల్త్ కు 8, టౌన్ ప్లానింగ్ కు 38, ఇంజినీరింగ్ కు 18, హార్టికల్చర్ కు 2, యుసిడి కు 10 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని పరిశీలించి ఆ ఫిర్యాదులను 03 రోజులలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ప్రతి సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో జరుగుతున్న "జగనన్న కు చెబుదాం" కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరిస్తున్న వినతులు, సలహాల అంశాలపై ఆయా విభాగాధిపతులు చేపట్టిన చర్యలకు సంబంధించి వివరాలతో కూడిన సమాచారంతో...., తరువాత వారం వచ్చే "జగనన్న కు చెబుదాం" కార్యక్రమానికి ముందుగా సమర్పించవలసిన వివరాలుతో ఆయా విభాగాధిపతులు సిద్ధం చేయాలని కమిషనర్ తెలిపారు. ఆయా వివరాలను తరువాత వారంలో సమర్పించడం వలన నిర్ణీత సమయంలో ఎన్ని సమస్యలు పరిష్కారం అవుతున్నదీ, లేనిదీ తెలుసుకోవడానికి వీలుగా ఉంటుందని ఆయన అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో బిబిబిబిబి అదనపు కమిషనర్లు డాక్టర్ వై శ్రీనివాస రావు, డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజనీర్ రవికృష్ణ రాజు, సిసిపి సునీత, సిఎంఓహెచ్ డాక్టర్ నరేష్ కుమార్, డిసిపి నరేంద్ర రెడ్డి, కార్యదర్శి పి నల్లనయ్య, డిసి(రెవెన్యు) ఫణిరామ్, డిడి(హార్టికల్చర్) దామోదర రావు, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ వాసుదేవ రావు, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, పిఓ(యుసిడి) సూర్య కళ, పర్యవేక్షక ఇంజనీర్లు సత్యనారాయణ రాజు, వినయ్ కుమార్, కృష్ణారావు, రామ్మోహన్ రావు, శ్యాంసన్ రాజు, డిపిఓ చక్రధర్, డిఇఓ శ్రీనివాసు, డిసిపిలు, ఎసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ, స్నేపర్ పార్కుల ఆధునీకరణ పనులు పరిశీలించిన కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో చేపడుతున్న పార్కుల ఆధునీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తేవాలని జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా జోన్ 3 పరిధిలోని శివాజీ పార్కు, సీతమ్మధార స్నీపర్స్ పార్కుల ఆధునీకరణ పనులను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శివాజీ పార్కులో చేపడుతున్న ఆధునీకరణ పనులలో వాటర్ ఫౌంటైన్, పెయింటింగ్, లైటింగ్, పచ్చదనం పెంపొందించడం సందర్శకులు కూర్చునే బల్లలు, తాగు నీరు, మరుగుదొడ్లు, క్యాంటీన్ మొదలైన పనులు ఈ నెల చివరి నాటికి పూర్తీ చేసి ప్రజలకు అందుబాటు లోనికి తీసుకొని రావాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టరుని ఆదేశించారు. వాకర్స్ అసోషియేషన్ సభ్యులు పార్కులో పారిశుధ్యం సరిగా నిర్వహించడం లేదని, తాగునీరు, వాకింగ్ ట్రాక్ సరిగా లేవని కమిషనర్ దృష్టికి తీసుకు రాగా ఆధునీకరణ పనులు చేపడుతున్నామని, పూర్తిఅయిన వెంటనే మీరు చెప్పిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

తదుపరి సీతమ్మధారలోని స్నీపార్ పార్కు ను సందర్శించి, అక్కడ చేపడుతున్న ఆధునీకరణ పనులను పరిశీలించి, పార్కులో విద్యుత్ వైర్లు వేలాడుతున్నందున వాటిని క్రమబద్దీకరించాలని, లైటింగ్, వాకింగ్ ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్ మొద లైన ఆధునీకరణ పనులు ఈ నెల 9వ తేది శనివారం నాటికి పూర్తి చేసి ప్రజల కు అందుబాటులోనికి తీసుకు రావాలని ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టరు ను ఆదేశించారు.

ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీనివాసరావు, డిఇ, ఎఇ సంబంధిత కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర" యువతకు ప్రోత్సాహం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అక్టోబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించాలని, జాయింట్ కలెక్టర్ జాహ్నవి పిలుపునిచ్చారు. సోమవారం నిర్వహించిన వెబ్ఎక్స్ ద్వారా ఆమె మాట్లాడుతూ ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబరు 2వ తేదీ నుండి నవంబర్ 8వ తేదీ వరకు నిర్వహించే వివిధ ఆటల పోటీలలో ఎక్కువ సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేటట్లు చూడాలన్నారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే పోటీలలో 5 అంశాలు ఉంటాయన్నారు. క్రికెట్ వాలీబాల్ కబాడీ కోకో బ్యాడ్మింటన్ మొదలైన ఆటలు, యోగా టెన్నికాయిట్ మారథాన్ బ్యాడ్మింటన్ తో పాటు ఆయా ప్రాంతాలలో ఉండే సాంప్రదాయ ఆటలను కూడా చేర్చాలన్నారు. ఆటల వల్ల కలిగే ఆరోగ్యం ఆనందం అందరికీ తెలియజేయడం, శారీర దారుఢ్యం ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం దీని ముఖ్యోద్దేశం అన్నారు. 15 సం.లు నిండిన వారంతా కార్యక్రమంలో పాల్గొనవచ్చన్నారు. ఈ కార్యక్రమానికి అవసరమైన ఆట స్థలాలు, సామాగ్రి రిప్రెష్మెంట్స్ మొదలైన వాటికి కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. మండల, గ్రామస్థాయిలో గెలుపొందిన వారికి ఆటల సామాగ్రి ఇస్తారని, నియోజకవర్గ జిల్లా స్థాయిలో విజేతలకు నగదు బహుమానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి శిరీషా రాణి, గ్రామ సచివాలయం వార్డు సచివాలయ ప్రత్యేక అధికారి మంజులవాణి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ, పౌర సరఫరాల అధికారి కెవిఎల్ ఎన్ మూర్తి, జిఎం డిఐసి శ్రీధర్ క్రీడా శాఖ చీఫ్ కోచ్ ఎల్.వి. రమణ ఎంపీడీవోలు, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేన్సర్ హాస్పిటల్‌కి లక్ష ఎనభై వేలు విరాళం ఇచ్చిన స్పందన చేయూత ఫౌండేషన్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్పందన చేయూత ఫౌండేషన్, విశాఖపట్నం వారు లయిన్స్ క్యాన్సర్ మరియు జనరల్ హాస్పిటల్ , విశాఖపట్నం వారికి లక్ష ఎబై వేలు విరాళం కేన్సర్ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య లయిన్ వి. ఉమ మహేశ్వరరావు గారికి స్పందన చేయూత ఫౌండేషన్ చైర్మన్ లయిన్ ఈపూరి బుచ్చిరాజు అందచేశారు. ఈ విరాళం అంతా ఫౌండేషన్ సభ్యులు సహాయ సహకారం అని అన్నారు. ఫౌండేషన్ 2021 లో స్థాపించి 800 మంది దాతలు సహకారం తో పేదలకు మెడికల్ సహాయం, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, ట్రైబల్ ప్రజలకి సహాయం, ఆశ్రమాలకు నిత్య అన్నదానం, ఒంటరి మహిళలకు పెన్షన్స్ , గ్రామీణ మహిళలకు కుట్టు మెషీన్ల సహకారం, ఆశ్రమం పిల్లలను దత్తత తో చదివించుట, స్కూలు కు సహాయం , పెర్మనెంట్ ప్రాజెక్ట్ ఇలా ఎన్నో కార్యమాలను చేస్తున్నట్లు తెలిపి క్యాన్సర్ హాస్పిటల్ పున నిర్మానం లో బాగా స్వాములు అయినందుకు మేనేజింగ్ ట్రస్టీ ఆచార్య లయిన్ వి. ఉమ మహేశ్వరరావు అభినందనలు తెలియచేసారు. కార్యక్రమంలో స్పందన అడ్వైసర్ లయిన్ ఎం ఎం స్ మూర్తి పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కోట్ల మంది ప్రజలు పాటిస్తున్నారు: అన్నామలై



సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా హిందూ సంఘాలు, హిందువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన్ను అరెస్ట్ చేయాలంటూ పలుచోట్ల పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు చేశారు.

ఈ క్రమంలో అన్నామలై మాట్లాడుతూ... సనాతన ధర్మాన్ని కోట్లాదిమంది ప్రజలు పాటిస్తున్నారని, మంచి చెప్పే అలాంటి సనాతన ధర్మాన్ని నిర్మూలించాలనే వ్యాఖ్యలు సరికాదన్నారు. ఒకవేళ అలా చేయాలనుకుంటే ముందు నీ తల్లిని గుడికి వెళ్లకుండా ఆపాలన్నారు. 'నేను అతనికి సవాల్ చేస్తున్నాను... మీ తల్లిని గుడికి వెళ్లకుండా ఆపు' అన్నారాయన. ఉదయనిధి స్టాలిన్‌కు తాను ఓ భగవద్గీతను బహుమతిగా పంపిస్తానని, దానిని చదివి అర్థం చేసుకోవాలని హితవు పలికారు. సనాతన ధర్మం క్రైస్తవం, ఇస్లాం కంటే ముందే ఉన్నాయన్నారు.

ఉదయనిధి పాల్గొన్న సమావేశంలోనే డీఎంకే నేత తిరు కే వీరమణి, హెచ్ఆర్ అండ్ సీఈ మంత్రి శేఖర్ బాబు పాల్గొన్నారని, ఉదయనిధి హిందూ ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుంటే వారు కనీసం మాట్లాడలేదని అన్నామలై ట్వీట్ ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు ఓ సమావేశంలో సనాతన ధర్మమన్నా హిందూ ధర్మమన్నా ఒకటేనని వీరమణి చెప్పారని గుర్తు చేశారు.

కానీ ఉదయనిధి అలా మాట్లాడుతుంటే అదే సమావేశంలో పాల్గొన్న మంత్రి శేఖర్ బాబు మాట్లాడకుండా మౌనంగా ఉన్నారని, కాబట్టి హెచ్ఆర్ అండ్ సీఈ మంత్రిగా కొనసాగే నైతిక హక్కు ఆయనకు లేదని, ఈ నెల 10వ తేదీ లోపు ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన తక్షణమే రాజీనామా చేయకుంటే 11 సెప్టెంబర్ నుండి తమిళనాడు బీజేపీ శ్రేణులు ఎక్కడికక్కడ అడ్డుకుంటాయని హెచ్చరించారు.

# దానిమ్మ వల్ల ప్రయోజనాలు



మన హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మన ఆహారాన్ని పర్యవేక్షించడం చాలా ముఖ్యం. మన వయస్సు పెరిగే కొద్దీ మంచి హృదయ ఆరోగ్యం చాలా ముఖ్యమైనది.

మన హృదయాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి మన ఆహారాన్ని పర్యవేక్షించడం చాలా ముఖ్యం. మన వయస్సు పెరిగే కొద్దీ మంచి హృదయ ఆరోగ్యం చాలా ముఖ్యమైనది. గుండె సమస్యలతో బాధపడేవారు రోజుకు మూడు దానిమ్మలను తినాలి, ఎందుకంటే అవి గుండెకు చాలా ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తాయి.

గుండె ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు 1 దానిమ్మ పండు తినాలని వైద్యులు సూచిస్తున్నారు. దాని పూర్తి ప్రయోజనాలను పొందాలంటే, ఆహారం మరియు జీవనశైలిలో సర్దుబాట్లు అలాగే ఇతర జీవనశైలి మార్పులను చేయాలి.

**దానిమ్మ రసం :** గ్రీన్ టీ లేదా రెడ్ వైన్ కంటే దానిమ్మ రసంలో దాదాపు మూడు రెట్లు ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. దానిమ్మ రసంలోని పాలీఫెనాల్స్ యాంటీ ఆక్సిడెంట్లు చెడు కొలెస్ట్రాల్ అని కూడా పిలువబడే తక్కువ-సాంద్రత కలిగిన ప్రోటీన్ (LDL)ని తగ్గించడంతో పాటు అనేక గుండె ప్రయోజనాలను అందిస్తాయి. ముదురు ఎరుపు రంగుతో, దానిమ్మ రసం చూడటానికి అందంగా ఉండటమే కాకుండా, ఇతర రసాల కంటే ఎక్కువ యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. అరకప్పు దానిమ్మపండులో 80 కేలరీలు, 16 గ్రాముల కార్బోహైడ్రేట్లు మరియు మూడు గ్రాముల ఫైబర్ ఉంటాయి. దానిమ్మలో ఫోలేట్, పొటాషియం మరియు విటమిన్ కె వంటి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.

**గుండె ఆరోగ్యం:** దానిమ్మ ధమనులను శుభ్రపరచడానికి, రక్తపోటును తగ్గించడానికి మరియు రక్త నాళాలలో అడ్డంకులు ఏర్పడకుండా నిరోధించడానికి సహాయపడుతుంది, తద్వారా మంచి గుండె ఆరోగ్యానికి దోహదపడుతుంది.

**రక్తాన్ని పలుచగా చేస్తుంది :** దానిమ్మలోని యాంటీ ఆక్సిడెంట్లు 'మీ రక్తాన్ని పలచబరచడానికి' సహాయపడతాయి. దానిమ్మ గింజలు మీ బ్లడ్ ప్లేట్‌లెట్స్ గడ్డకట్టకుండా నిరోధిస్తాయి.

రక్తం గడ్డకట్టడంలో రెండు రకాలు ఉన్నాయి, మొదటిది కోత లేదా గాయం నుండి కోలుకోవడం వేగవంతం కాదు మరియు రెండవది గుండె, ధమనులు లేదా శరీరంలో ఎక్కడైనా అంతర్గతంగా గడ్డకట్టడం. ఈ రకమైన కణితులు నిరపాయమైనవి కావు మరియు ప్రాణాంతకం కావచ్చు.

**ధమనుల అడ్డంకులను తొలగిస్తుంది :** మన వయస్సులో, మనం జీవిస్తున్న జీవనశైలి వల్ల మన ధమనుల గోడలు గట్టిపడతాయి మరియు కొన్నిసార్లు కొలెస్ట్రాల్ కారణంగా నిరోధించబడతాయి. దానిమ్మలో ఉండే యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చెడు కొలెస్ట్రాల్ ఆక్సీకరణను నివారిస్తాయి. కాబట్టి దానిమ్మపండు తినడం వల్ల అదనపు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది మరియు ధమని గోడలు గట్టిపడకుండా చేస్తుంది.

**ఆక్సిజన్ మాస్క్ :** దానిమ్మ మన రక్తంలో ఆక్సిజన్ స్థాయిని పెంచడానికి సహాయపడుతుంది. దానిమ్మలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, కొలెస్ట్రాల్‌ను తగ్గించి రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తాయి. ఇవన్నీ అంతిమంగా రక్తాన్ని శరీరమంతా ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రవహించటానికి సహాయపడతాయి.

# ఆల్కహాల్ తాగడం వల్ల ప్రమాదాలు!



ఈ రోజుల్లో మద్యం తాగే వారి సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతోంది. మద్యం సేవించడం ప్రమాదకరమని తెలిసినా ఆ తప్పు చేస్తున్నారు. మద్యము సేవించడం మీ శరీరముపై తీవ్రమైన హానిని కలిగించవచ్చు. ఎక్కువసేపు మద్యం సేవించడం లేదా ఒకేసారి ఎక్కువగా తాగడం మీ ఆరోగ్యాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తుంది.

మీ గుండె నుండి మీ కడుపు వరకు, మద్యం సేవించడం స్వల్పకాలిక మరియు దీర్ఘకాలిక ప్రభావాలను కలిగి ఉంటుంది. అందుకే మీ ఆల్కహాల్ వినియోగాన్ని తగ్గించడం మరియు ఆరోగ్యకరమైన జీవనశైలికి మారడం చాలా ముఖ్యం.

**జీర్ణ రుగ్మతలు :** అతిగా మద్యం సేవించడం వల్ల మీ జీర్ణవ్యవస్థ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఇది మీ ప్రేగులు ఆహారాన్ని జీర్ణం చేయకుండా మరియు పోషకాలు మరియు విటమిన్లను గ్రహించకుండా నిరోధిస్తుంది. అలాగే, అతిగా తాగడం వల్ల గ్యాస్, ఉబ్బరం, విరేచనాలు మరియు పొత్తికడుపు నిండుగా ఉంటుంది. ఆల్కహాల్ కడుపు యొక్క లైనింగ్‌ను చికాకుపెడుతుంది, దీని వలన అదనపు యాసిడ్ ఏర్పడటం మరియు చేరడం జరుగుతుంది. ఈ దీర్ఘకాలిక మంట కడుపు పూతలకి దారితీస్తుంది, ఇది అంతర్గత రక్తస్రావం కలిగిస్తుంది.

**అధిక రక్త పోటు :** రక్త నాళాల గోడలపై రక్తం యొక్క శక్తి నిరంతరం ఎక్కువగా ఉన్నప్పుడు అధిక రక్తపోటు ఏర్పడుతుంది. ఆల్కహాల్ అధిక రక్తపోటుతో సహా గుండె సంబంధిత సమస్యలతో ముడిపడి ఉంటుంది. మితిమీరిన మద్యపానం రక్తనాళాల్లోని కండరాలను ప్రభావితం చేస్తుంది, తద్వారా అవి ఇరుకైనవి మరియు వాటిని మరింత దెబ్బతీస్తాయి. ఒకేసారి మూడు కంటే ఎక్కువ పానీయాలు తీసుకోవడం వల్ల తాత్కాలికంగా రక్తపోటు పెరుగుతుంది, అయితే పదేపదే ఆల్కహాల్ తీసుకోవడం రక్తపోటులో దీర్ఘకాలిక పెరుగుదలకు దారితీస్తుంది.

**కాలేయం దెబ్బతింటుంది:** ఆల్కహాల్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎక్కువగా ప్రభావితమయ్యే అవయవం కాలేయం. మద్యం సేవించిన తర్వాత, అది కడుపులో శోషించబడుతుంది. ఇది మీ రక్తప్రవాహంలోకి వెళ్లి కాలేయంలోకి ప్రవేశిస్తుంది. మీ కాలేయం ఆల్కహాల్‌ను విచ్ఛిన్నం చేయడానికి ఎంజైమ్‌లను విడుదల చేసే అతిపెద్ద అంతర్గత అవయవం. అయినప్పటికీ, ఒక సమయంలో లేదా ఎక్కువ కాలం పాటు ఎక్కువ ఆల్కహాల్ తాగడం ఆల్కహాల్ జీవక్రియను కష్టతరం చేస్తుంది. ఇది శరీరంలో అధిక ప్రసరణను పదిలి కొవ్వు కాలేయానికి కారణమవుతుంది. ఇది ఆల్కహాల్-సంబంధిత కాలేయ వ్యాధితో సంబంధం కలిగి ఉంటుంది, ఇది అధిక ఆల్కహాల్ వినియోగం వల్ల కలిగే కాలేయ నష్టాన్ని సూచిస్తుంది.

**నరాల సమస్యలు :** ఏకాగ్రత, శ్రద్ధ, మానసిక స్థితి మరియు ప్రతిచర్యలతో సహా అనేక విధులకు బాధ్యత వహించే మెదడులోని రసాయనాలను ఆల్కహాల్ నెమ్మదిస్తుందని నిపుణులు నమ్ముతారు. ఆల్కహాల్ మెదడు యొక్క కమ్యూనికేషన్ మార్గాలతో జోక్యం చేసుకుంటుంది మరియు మెదడు కనిపించే మరియు పని చేసే విధానాన్ని ప్రభావితం చేస్తుంది. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేసే మార్గాల్లో అస్పష్టమైన ప్రసంగం వంటి సంక్లిష్ట లక్షణాలకు దారి తీస్తుంది. మీ పాదాలు మరియు చేతుల్లో తిమ్మిరి మరియు జలదరింపు మరియు జ్ఞాపకశక్తి సమస్యలు భావోద్వేగాలను నియంత్రించలేకపోవడం వంటి దీర్ఘకాలిక సమస్యలకు దారితీయవచ్చు.

**ఆల్కహాల్ ప్యాంక్రియాస్‌ను ఎలా రక్షిస్తుంది :** అధిక ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ప్యాంక్రియాస్ దెబ్బతింటుంది, ఫలితంగా ప్యాంక్రియాటైటిస్ వస్తుంది. ప్యాంక్రియాస్ అనేది జీర్ణ ఎంజైమ్‌లు మరియు హార్మోన్లను ఉత్పత్తి చేసే ఒక అవయవం, ఇది మీ శరీరం చక్కెరను (గ్లూకోజ్) ప్రాసెస్ చేసే విధానాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది, మాయో క్లినిక్ వివరిస్తుంది. ప్యాంక్రియాస్‌లో దీర్ఘకాలిక మంట కూడా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది.

# రోజూ రాగి అంబలి డైట్‌లో ఉంటే లెక్కలేనన్ని లాభాలు, మధుమేహానికి చెక్



ఇటీవలి కాలంలో అందరికీ హెల్త్ కాన్సెస్ పెరిగింది. వివిధ రకాల ప్రకృతి వైద్య పద్ధతులని మళ్లీ ఆశ్రయిస్తున్నారు. పాతకాలం నాటి ధాన్యాల్ని తిరిగి డైట్‌లో భాగంగా చేసుకుంటున్నారు. పాతతరం తృణ ధాన్యాల్లో రాగులు, జొన్నలు, సజ్జలు అతి ముఖ్యమైనవి. ఇందులో ఇవాళ మనం తెలుసుకునేది రాగుల గురించి.

రాగులు పాతతరమైనా ఇప్పటికీ వాడుకలో ఉంది. కర్ణాటక, రాయలసీమ ప్రాంతాల్లో రాగుల ఉపయోగం ఇప్పటికీ రాగి సంకటి, రాగి ముద్ద రూపంలో ఉంది. లేదా రోజూ వాకింగ్ లేదా వ్యాయామం పూర్తయ్యాక రాగి జావ తాగడం అలవాటుగా మారుతోంది. మొత్తానికి రాగులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాల పట్ల అందరిలో అవగాహన పెరుగుతోంది. రాగి సంకటి, రాగి ముద్ద లేదా రాగి అంబలి తాగడం వల్ల శరీరంలో వేడి తగ్గడమే కాకుండా శరీరానికి ఇన్‌స్టంట్ ఎనర్జీ లభిస్తుంది.

రాగుల్లో ఉండే ఎన్నో రకాల ప్రొటీన్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రాగి అంబలి రోజూ తాగే అలవాటుంటే ఇందులో ఉండే ఫైబర్, గ్లైసీమియాతో బ్లడ్ షుగర్ లెవెల్స్ నియంత్రణలో ఉంటాయి. శరీరంలో ఇన్సులిన్ నిల్వల్ని పెంచుతుంది. మరోవైపు ఇందులో ఉండే మినరల్స్ , పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ కారణంగా రక్తంలో హిమోగ్లోబిన్ పెరుగుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు కేన్సర్ కారకాల్ని, ఫ్రీ రాడికల్స్‌ను నాశనం చేస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతో ఏజీయింగ్ ప్రక్రియను అరికడుతుంది.

ఇందులో ఉండే మెగ్నీషియం, పొటాషియం వల్ల గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో పెద్దమొత్తంలో ఉండే అమైనో యాసిడ్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ని అరికడతాయి. ఎముకల సంబంధిత సమస్యలుండేవారికి రాగులు చాలా బలవర్ధకమైన ఆహారం. ఎందుకంటే ఇందులో కాల్షియం అదిక మొత్తంలో ఉంటుంది.

# అన్ని పండ్లు ఆరోగ్యానికి మంచివి కావా



శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో పండ్లు కీలకంగా ఉపయోగపడతాయి. అందుకే ఏ వైద్యుడైనా సరే రోజూ పండ్లు తినమని సూచిస్తుంటారు. ఒక్కొక్క ఫ్రూట్‌లో ఒక్కో రకమైన పోషకాలు నిండి ఉంటాయి. పండ్లను చాలా సందర్భాల్లో కంప్లీట్ ఫుడ్ అని కూడా అభివర్ణిస్తారు. అయితే కొన్ని రకాల పండ్లను మాత్రం ఉదయం వేళ తినకూడదంటున్నారు వైద్యులు. ఆశ్చర్యంగా ఉందా..


పండ్లు ఆరోగ్యానికి చాలా మంచివి. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు చాలా వరకూ ఉంటాయి. వీటికి తోడు సీజనల్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి ఇంకా ప్రయోజనకరం. అందుకే సీజనల్ ఫ్రూట్స్ ఎప్పుడూ మిస్ కాకూడదంటారు. పండ్లు ఆరోగ్యానికి మంచివి కదా అనే కారణంగా చాలామంది ఉదయం పరగడుపున ఫ్రూట్స్ తింటుంటారు. కానీ కొన్ని రకాల పండ్లు ఉదయం వేళ పరగడుపున అస్సలు తినకూడదు. ఏయే పండ్లు పరగడుపున తినకూడదు, తింటే ఏమౌతుందో తెలుసుకుందాం..

వాస్తవానికి యాపిల్ ఎ డే కీప్ డాక్టర్ ఎవే అంటారు. ఆపిల్ అంత అద్భుతమైన పండు. కానీ ఇందులో ఉండే ఎసిడిక్ కంటెంట్ కారణంగా ఉదయం పరగడుపున తింటే కడుపు లైనింగ్‌పై ప్రభావం చూపిస్తాయి. ఫలితంగా అజీర్తి సమస్య ఉత్పన్నమౌతుంది. పండ్లు అన్నింటిలో అద్భుతమైందిగా భావించే బొప్పాయి కూడా పరగగడుపున తింటే కడుపు పాడవుతుంది. ఇక ఫైబర్ ఎక్కువగా ఉండే బెర్రీస్ ఆరోగ్యానికి మంచివి. కానీ పరగడుపున తినడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు రావచ్చు.

సిట్రస్ జాతి పండ్లుగా పిలిచే నారింజ, బత్తాయి, నిమ్మ, ద్రాక్ష పండ్లను పరగడుపున తినడం వల్ల గుండెలో మంట, వికారం, వాంతులు వంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నమౌతాయి. అరటి పండును సాధారణంగా సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ప్రొటీన్ల పరంగా అంత మంచిది. కానీ ఇందులో ఫైబర్ వల్ల పరగడుపున తింటే అజీర్తి సమస్య ఏర్పడుతుంది. ఫైబర్ అనేది కడుపులో ఉండే యాసిడ్‌తో కలిసి గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలకు కారణమౌతుంది. అరటి పండ్లను అతిగా కూడా తీసుకోకూడదు.

టొమాటోల్లో ఎసిడిక్ కంటెంట్ ఎక్కువ. అందుకే పరగడుపున వీటిని తినకూడదు. స్టమక్ లైనింగ్ దెబ్బతింటుంది. గుండెలో మంట, యాసిడ్ రిఫ్లక్స్ సమస్యలు ఏర్పడతాయి. కడుపులోని యాసిడ్ కాస్త అన్నవాహికలో చేరితే ఛాతిలో మంట ఏర్పడుతుంది.

# మీ శరీరంలో ఈ మార్పులు కన్పిస్తే, కిడ్నీ వ్యాధి కావచ్చు



ఇటీవలి కాలంలో కిడ్నీ సమస్యలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. కారణం వివిధ రకాల ఆహారపు అలవాట్లు, డయాబెటిస్, కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు. కిడ్నీలు ఆరోగ్యంగా లేకపోతే మొత్తం శరీరంపై ఆ ప్రభావం పడుతుంటుంది. నిర్లక్ష్యం చేస్తే ప్రమాదకర స్థాయికి దారి తీస్తుంది. కిడ్నీలో సమస్య ఉంటే అసలు ఎలా తెలుస్తుంది..

రోజూ మనం తినే ఆహారం జీర్ణమయ్యేటప్పుడు వివిధ రకాల వ్యర్ధాలు, రసాయనాలు విడుదలవుతుంటాయి. వీటిని ఎప్పటికప్పుడు శరీరం నుంచి బయటకు తొలగించడం అవసరం. ఈ పని చేసేది కిడ్నీలే. అంటే కిడ్నీలు ఫిల్టర్ లా పనిచేస్తాయి. వ్యర్ధాల్ని ఫిల్టర్ చేసి మూత్రం ద్వారా బయటకు పంపిస్తుంది. రోజూ అదే పనిగా జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్ తినడంతో పాటు మద్యపానం, ధూమపానం వంటి చెడు అలవాట్ల కారణంగా మూత్రపిండాలపై అదనపు ఒత్తిడి పడుతుంది. జంక్ ఫుడ్స్ ను కిడ్నీలు కూడా సరిగ్గా ఫిల్టర్ చేయలేవు. దాంతో కిడ్నీల ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ పరిస్థితి ఒకేసారి జరగదు. క్రమ క్రమంగా జరుగుతుంది కాబట్టి కిడ్నీలో సమస్య తలెత్తిందనే విషయం కూడా మనకు తెలియదు. దాంతో పరిస్థితి ప్రమాదకరమైనప్పుడు చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అయితే కిడ్నీలో సమస్య ఏర్పడినప్పుడు శరీరంలో కొన్ని మార్పులు సంభవిస్తాయంటున్నారు వైద్యులు. ఈ మార్పుల్ని మీరు గుర్తించగలిగితే కిడ్నీలో సమస్య ఉందని అర్ధం చేసుకోవచ్చు.

ఎప్పుడైతే కిడ్నీలు వ్యర్ధాల్ని సరిగ్గా ఫిల్టర్ చేయలేవో అప్పుడా వ్యర్ధాలు చర్మం కిందపేరుకుపోతాయి. దాంతో చర్మంలో దద్దుర్లు, దురద మొదలవుతుంది. ఇది కిడ్నీ సమస్యకు సంకేతమే. ఊపిరి సరిగ్గా ఆడకపోవడం కూడా ఓ లక్షణమే. వ్యర్ధాల్ని సరిగ్గా తొలగించకపోతే ఊపిరితిత్తుల్లో చేరి శ్వాసకు ఇబ్బందిగా మారతాయి. ఊపిరితిత్తుల్లో స్వెల్లింగ్ రావచ్చు.

కిడ్నీల్లో సమస్య ఉంటే మొదటి మార్పు లేదా సంకేతం మూత్ర విసర్జనతోనే కన్పిస్తుంది. ఎందుకంటే కిడ్నీల సంబంధం నేరుగా మూత్రంతోనే ఉంటుంది. కిడ్నీలే మూత్రాన్ని తయారుచేసి బయటకు పంపిస్తాయి. కిడ్నీల్లో సమస్య ఏర్పడినప్పుడు మూత్రం సరిగ్గా రాదు. లేదా మూత్రం రంగు మారవచ్చు లేదా మూత్రం పోసేటప్పుడు మంట, నొప్పి ఉండవచ్చు. ఈ సంకేతాలు నిస్సందేహంగా కిడ్నీ సమస్య లక్షణాలే.

కిడ్నీల్లో సమస్య ఉంటే కాలి పాదాల్లో వాపు కచ్చితంగా కన్పిస్తుంది. ఎందుకంటే కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోతే హిమోగ్లోబిన్ తగ్గి ఆ ప్రభావం పాదాలపై కన్పిస్తుంది. మీకు తరచూ ఆకలి వేయకపోవడం ఉంటే అది కిడ్నీ సమస్యకు లక్షణం కావచ్చు. వ్యర్ధ పదార్ధాలు కడుపులో ఉండిపోయి ఆకలి వేయదు. కిడ్నీల్లో సమస్య ఉంటే వ్యర్ధ పదార్ధాలు లేదా విష రసాయనాలు మెదడుకు సైతం చేరుకుంటాయి. దాంతో ఏకాగ్రత తగ్గుతుంది. మూర్చ రోగం కూడా రావచ్చు.

# ముఖంపై అప్పుడప్పుడు వాపు వస్తోందా?



ముఖం అప్పుడప్పుడు వాచినట్లుగా అనిపిస్తోందా? ఆ వాపు ఎక్కువ సమయం ఉంటుందా? అయితే, జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే.. ఇది అనారోగ్యానికి అలారం బెల్ లాంటిందని చెబుతున్నారు. చర్మవ్యాధి నిపుణుల అభిప్రాయం ప్రకారం.. ముఖం వాయడానికి ప్రధానంగా మూడు కారణాలు ఉండవచ్చు. కొన్నిసార్లు నిద్ర నుండి మేల్కొన్న తర్వాత వాపు కొంత సమయం వరకు ఉంటుంది. నిద్రపోతున్నప్పుడు ముఖంపై ద్రవం పేరుకుపోవడం వలన ఇది జరుగుతుంది. బోర్లా పడుకునే వారి ముఖంలో ఈ వాపు సర్వసాధారణం. కానీ, వాపు ఎక్కువ సమయం ఇలాగే ఉంటే మాత్రం దానికి కొన్ని ఇతర కారణాలు ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి ముఖం వాపునకు కారణాలేంటి? దాని నివారణకు మార్గాలేంటి?

ముఖం మీద వాపు రావడానికి 3 ప్రధాన కారణాలు..

1. **చర్మ అలెర్జీ :** చెడు ఆహారం వల్ల అలర్జీ రావచ్చు. దీని కారణంగా ముఖం మీద వాపు ఏర్పడుతుంది. దుమ్ము, దూళి పడటం, పెంపుడు జంతువుల చర్మం లేదా కొన్ని ఆహారాలు, కీటకాల కాటు వల్ల అలర్జీలు రావచ్చు. అలర్జీల వల్ల సైనస్‌లు కుచించుకుపోయి ముఖం ఉబ్బిపోవచ్చు.

2. **చర్మం స్థితిస్థాపకత కోల్పోవడం:** చర్మం స్థితిస్థాపకత కోల్పోవడం వల్ల కూడా ముఖం మీద వాపు వస్తుంది. పెరుగుతున్న వయస్సుతో, చర్మం స్థితిస్థాపకత తగ్గుతుంది, దీని కారణంగా రాత్రి సమయంలో ద్రవం పేరుకుపోతుంది. ముఖం మీద వాపు పెరుగుతుంది. దాన్ని ఆపడం కష్టం. ఎందుకంటే వయసు పెరిగే కొద్దీ చర్మం వదులుగా మారుతుంది. అయితే, చర్మం సహజ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచడం ద్వారా కొంతవరకు చర్మాన్ని మృదువుగా చేయవచ్చు.

3. **అధిక ఉప్పు, మద్యం వినియోగం:** ఆల్కహాల్, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల కూడా ముఖం మీద వాపు వస్తుంది. చాలా సార్లు ఈ సమస్య సోడియం ఉన్న ఆహారాల వల్ల వస్తుంది. ముఖం మీద వాపు కూడా డీహైడ్రేషన్‌కు సంకేతం. ముఖ్యంగా మీరు ఉప్పు, ఆల్కహాల్ ఎక్కువగా తీసుకున్నప్పుడు. డీహైడ్రేషన్ కారణంగా శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఈ కారణంగా, ముఖం మీద వాపు పెరుగుతుంది.

**ముఖం వాపు నుండి బయటపడే చిట్కాలు..**

1. హైడ్రేటెడ్ గా ఉండటానికి రోజంతా వీలైనంత ఎక్కువ నీరు త్రాగాలి. హైడ్రేషన్ శరీరం నుండి అదనపు ద్రవాన్ని బయటకు పంపడం ద్వారా వాపును తగ్గించడంలో సహాయపడుతుంది.

2. ఉప్పు, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం మానుకోండి. ఎందుకంటే అధిక సోడియం స్థాయిలు శరీరంలో ద్రవాలు నిలిచిపోవడానికి సహాయపడుతాయి.

3. పడుకునేటప్పుడు మీ తల పైకి ఉండేలా ఒకటి కంటే ఎక్కువ దిండులను వాడొచ్చు. ఇలా చేయడం వలన కణజాలంలో ద్రవం పేరుకుపోదు. వాపు ఏర్పడదు.

4. ఉదయాన్నే కొంత సమయం పాటు ముఖం చల్లబరచడం వల్ల వాపు నుండి ఉపశమనం పొందవచ్చు.

# ఏయూను అభివృద్ధి చేస్తున్న విధానం అభినందనీయం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని సాంకేతికంగా,భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న విధానం అమితమైన సంతోషాన్ని ఇస్తోందని పూర్వ విద్యార్థులు అన్నారు. ఏయూ రసాయన శాస్త్ర విభాగంలో 1984-86 సంవత్సరంలో పీజీ పూర్తిచేసిన పూర్వవిద్యార్థులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ బ్యాచ్ విద్యార్థులు విభాగాన్ని సందర్శించి, విభాగంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏయూ క్యాంపస్‌లో జరుగుతున్న నూతన ప్రాజెక్టులు, కార్యక్రమాలను తాము ఎప్పటికప్పుడు ప్రసారమాధ్యమాలు, స్నేహితుల నుంచి తెలుసుకుంటున్నామని తెలిపారు. భవిష్యత్తుకు అవసరమైన నూతన సాంకేతికతలను అభివృద్ధి చేసి నేటి తరం విద్యార్థులకు చేరువ చేస్తున్న విధానం ప్రత్యేకంగా ప్రశంసించారు. విభాగంలో ప్రయోగశాలలు ఆధునీకరించడం, మౌళిక వసతులను అభివృద్ధి చేసిన విధానాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా వీసీ ఆచర్యా పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ఏయూలో సమగ్రంగా అభివృద్ధి చేస్తున్న విధానం, నూతన ప్రాజెక్టులు ప్రారంభించిన యువతను భాగస్వాములను చేసిన విధానం వివరించారు. స్టార్టప్, ఇంక్యుబేషన్ సెంటర్‌ను సందర్శించాలని పూర్వవిద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగం , విద్యుత్ ఛార్జీలు, అధిక ధరలు తగ్గించాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అధిక ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, కరెంటు ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సిపిఎం సమర భేరి కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అనకాపల్లి ఆర్డీఒ కార్యాలయాల వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శితో సహా నాయకులు మెడలో కూరగాయల దండలు, నెత్తిన గ్యాస్ బండలు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలియజేశారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కె.లోకనాథం మట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ధరలను అదుపు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నులు భారాన్ని మోపుతుందని, రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజలపై భారాలు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు జారీచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను అమలు చేయకపోతే అప్పుకి అనుమతి ఇచ్చేదిలేదని బెదిరిస్తున్నది. కేంద్ర ప్రభుత్వ నిరుంకుశ విధానాలను జగన్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా భజన చేస్తోంది. దాని ఫలితంగా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి 7 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఇప్పుడు నెలవారీ పెంపుదలకు రంగం సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ మోటార్లకు, ఇళ్లకు స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు సిద్ధమయ్యారు. ట్రూఅప్, ఫ్యూయల్ సర్‌ఛార్జి పేరుతో ఎప్పుడో వాడుకున్న విద్యుత్‌కు ఇప్పుడు భారాలు పెంచడం సామాన్యులకు పెనుభారంగా మారింది. పేదలు, మధ్యతరగతి ప్రజానీకం ధరల పెరుగుదలతో కుటుంబాలను పోషించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. మోడీ ప్రభుత్వం పుణ్యామని రూ.450/- లున్న గ్యాస్ సిలిండర్ ధర నేడు 1200 రూపాయలకు పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు అంతులేకుండా పెరుగుతూనే వున్నాయి. కూరగాయలు, పప్పులు వగైరా నిత్యావసర వస్తువుల ధరలు 40శాతం వరకు పెరిగాయి. యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయి. మోడీగారు అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నీటిమూటగానే మిగిలింది. కేంద్రం ప్రభుత్వం భర్తీ చేయాల్సిన లక్షలాది ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రతి ఏడాది విడుదల చేస్తామన్న జాబ్ కేలండర్ విడుదల చేయడంలేదు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 75శాతం ఉపాధి కల్పన జీవోను ఎక్కడా అమలు చేయడంలేదు. డిగ్రీ, పిజిలు చదివిన వారు ఉపాధిహామీ కూలిపనులకు వెళుతున్నారు. నేడు ఈ పథకాన్ని కూడా ఎత్తివేయాలని చూస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు పండిరచిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా మోసం చేస్తున్నాయి.

ఈ కార్యక్రమంలో సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, సీనియర్ నాయకులు ఎ.బాలకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరావు, అల్లు రాజు, నాయకులు పి.శ్రీనువాసరావు, కె.ఈశ్వరరావు, కె.వరలక్ష్మి, సుభాషిణి, బి.నూకఅప్పారావు, బీశెట్టి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ ఓటరు కార్డు పొందండిలా




**మిర్యాలగూడ:** ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనం రిజిస్ట్రేషన్ కార్డులు వంటివన్నీ చరవాణిలోనే డిజిటల్ (డిజి) లాకర్ యాప్‌లో పొందుపరచుకునే అవకాశం ఉంది. వీటిని ఎక్కడైనా అధికారికంగా వాడుకోవచ్చు. ప్రస్తుతం మన ఓటరు కార్డు(ఈ-ఎపిక్) సైతం డిజిటల్ విధానంలో పొందే సదుపాయాన్ని ఎన్నికల సంఘం ఇటీవలే అందుబాటులోకి తెచ్చింది. గతంలో 2022 తర్వాత నమోదు చేసుకున్న ఓటర్లకు మాత్రమే ఈ అవకాశం ఉండగా.. ప్రస్తుతం అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చారు. తొలుత డిజిటల్(పీడీఎఫ్) విధానంలో డౌన్‌లోడ్ చేసుకుని.. దాన్ని డిజి లాకర్ యాప్‌లో పొందుపరచుకోవడంతో పాటు ప్రింట్ తీసుకుని వాడుకునే అవకాశం సైతం ఉంది.

**10 అంకెలకు కుదింపు**

గతంలో ఉమ్మడి ఏపీగా ఉన్న సమయంలో ఓటరు గుర్తింపు కార్డుపై 14 అంకెల సంఖ్య ఉండేది. ప్రస్తుతం ఇప్పటికీ అనేక మంది ఈ పాత కార్డులే వాడుతున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రూపొందిన కార్డులన్నీ 10 అంకెలు (తొలి మూడు ఆంగ్ల అక్షరాలు, మిగిలిన ఏడు అంకెలు) కలిగి ఉన్నాయి. ఒక్కో నియోజకవర్గానికి ప్రత్యేకంగా మూడు ఆంగ్ల అక్షరాల ప్రత్యేక సిరీస్ ఉంటుంది. ఉదాహరణకు మిర్యాలగూడ నియోజకవర్గానికి 'యూజేక్యూ' అనే సిరీస్ తర్వాత ఏడు అంకెల సంఖ్య ఉంటుంది. పాత కార్డులు ఉన్న వారు సైతం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఫారం-8లోని మూడో ఆప్షన్‌ను ఎంపిక చేసుకుని కొత్త కార్డును పొందవచ్చు. ఎన్నికల సంఘం ఇంటి వద్దకే నూతన ఓటరు కార్డును పోస్టు ద్వారా పంపిస్తుంది.

**డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..**

ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన voters.eci.gov.in వెబ్‌సైట్‌లో కానీ.. చరవాణిలో voter helpline యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని కానీ వాటిలో మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. అనంతరం వెబ్సైట్ తెరపై కనిపించే ఈ-ఎపిక్ కార్డు డౌన్‌లోడ్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేసి తగిన వివరాలు నమోదు చేసిన తర్వాత మొబైల్ నంబర్‌కు ఓటీపీ వస్తుంది. అనంతరం ఈ-ఎపిక్ కార్డును పీడీఎఫ్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకోచ్చు. దీనిని మొబైల్‌లోని డిజిటల్ లాకర్‌లో సేవ్ చేసుకోవచ్చు. ప్రింట్ సైతం తీసుకోవచ్చు. కార్డు ముందు భాగంలో ప్రత్యేక చిప్‌తో పాటు వెనుక వైపు క్యూ ఆర్ కోడ్ సైతం నూతనంగా వస్తోంది. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఓటరు పూర్తి వివరాలు తెరపై ప్రత్యక్షమవుతాయి.

# సెప్టెంబర్ 9న చట్ట వ్యతిరేకంగా ఆంధ్రాయూనివర్సిటీ నిబంధనలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉమ్మడి స్నాతకోత్సవాన్ని వాయిదా వేయాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర యూనివర్సిటీ సెప్టెంబర్ 9న నిర్వహిస్తున్న 87, 88 , 89 మరియు 90వ ఉమ్మడి స్నాతకోత్సవాన్ని వాయిదా వేయాలని విశాఖపట్నంలో ఎస్సీ ఎస్టీ బీసీ మరియు మైనారిటీ అలుమ్నీ అసోసియేషన్‌లి నిర్వహించిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో లిసంస్థ అధ్యక్షుడు ఆచార్య కోటి జాన్, సంస్థ ప్రతినిధులు ఆరేటి మహేష్ బాబు, డాక్టర్ జి కే డి ప్రసాద్, డాక్టర్ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న స్నాతకోత్సవానికి గౌరవ చాన్సలర్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ హాజరు అయితే ఆ కార్యక్రమాన్ని సమర్ధించినట్లు అవుతుందని రాష్ట్ర గౌరవ గవర్నర్ గారు విచారణ జరిపి ఈ విషయాన్ని పునరాలోచించాలని తక్షణమే పదవీ విరమణ చేసిన ఆచార్య వడ్డాది కృష్ణ మోహన్ ను రిజిస్ట్రార్ గా తొలగించి కొత్త రిజిస్ట్రార్ సంతకాలతో స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రధానం చేయాలని విన్నవించుకొనుచున్నాము. యూనివర్సిటీ చట్టాన్ని తుంగలో తొక్కి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి రెడ్డి ని తక్షణమే రీ కాల్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సెప్టెంబర్ 6న ఈ విషయాన్ని యూనివర్సిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను విద్యార్థి ప్రజా దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి సదరు ప్రతినిధుల సంతకాలను సేకరించి ఆ ప్రతులను రాష్ట్ర గౌరవ గవర్నర్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ చాన్సలర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాద్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా మా యొక్క భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలియజేస్తున్నాం.

సెప్టెంబర్ 9న ఆంధ్ర యూనివర్సిటీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 87,88,89 మరియు 90 వ స్నాతకోత్సవానికి ఆంధ్ర యూనివర్సిటీ ఛాన్సలర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గౌరవనీయులు అబ్దుల్ నజీర్ డిగ్రీలు మరియు గౌరవ డాక్టరేట్లు ప్రదానానికి ఆంధ్ర యూనివర్సిటీ విశాఖపట్నం వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. సర్ కట్టమంచి రామలింగారెడ్డి స్నాతకోత్సవ మందిరం ఈ బృహత్తర కార్యక్రమానికి అంగరంగ వైభవంగా ఆంధ్ర యూనివర్సిటీ ఏర్పాట్లను చేస్తుంది. ఎంతో కష్టపడి చదివి డిగ్రీలు సంపాదించుకున్న విద్యార్థులు రాష్ట్ర గవర్నర్ గారి చేతుల మీదుగా ఒరిజినల్ డిగ్రీలు స్వీకరిస్తూ, ఎంతో కష్టపడి శ్రమించి సంపాదించుకున్న డిగ్రీను తీసుకుంటూ ఆ శ్రమనంతటిని ఆ క్షణంతో మరిచిపోయి ఉద్యోగం పొందాలని ఎంతో ఆశగా ఎదురు చూస్తారు.




ప్రస్తుతం తాము తీసుకున్న డిగ్రీలు మరియు ఆ సర్టిఫికెట్ల పై సంతకం చేసిన ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ గారి సంతకానికి విలువలేదంటే అది చెల్లదంటే భవిష్యత్తులో ఉద్యోగాన్ని పొందిన వారు వెరిఫికేషన్ లో ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రార్ సంతకం పెట్టిన సర్టిఫికెట్లు వ్యాలిడ్ కావని తేలితే, వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారి విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి మారే పరిస్థితి ఉన్నది. దీనికి ప్రధానమైనటువంటి కారణం ఆగస్టు 2020 లో పదవీ విరమణ చెందిన ఆచార్య వడ్డాది కృష్ణమోహన్ అనే ఆచార్యుడిని, ఆర్థిక స్వప్రయోజనాలను ఆశించి ప్రస్తుత వైస్ ఛాన్స్ లర్ ఆచార్య ప్రసాద్ రెడ్డి ఆచార్య కృష్ణమోహన్ గారిని పదవి విరమణ చేసిన తరువాత నిబంధనలకు విరుద్ధముగా వర్సిటీ యాక్ట్ మరియు యూనివర్సిటీ కోడ్ వాల్యూమ్ కి వ్యతిరేకంగా ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల యుజిసి నిబంధనలు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విశ్వవిద్యాలయాలలో పనిచేసే ఆచార్యులకు పదవీ విరమణ వయస్సు 65 సంవత్సరాలు చేసిన సంగతి అందరికీ తెలిసిన విషయమే. అలా చూసుకున్న భారతదేశంలో ఉన్నటువంటి కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆచార్యుల పదవీ విరమణ వయసు 65 సంవత్సరాలు ఉండగా, వివిధ రాష్ట్రాలలో 65 సంవత్సరాల కన్నా తక్కువగాను ఉన్నాయి. అయితే కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో గాని, రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాలలో గాని రిజిస్ట్రార్ గా పని చేయాలి అంటే యుజిసి నిబంధనల ప్రకారం సదురు ఆచార్యుడు ప్రస్తుతము రెగ్యులర్గా సర్వీసులో ఉండవలెననే నిబంధన యుజిసి చట్టంలో మరియు ఏపీ యూనివర్సిటీ యాక్ట్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ కోడ్ వాల్యూమ్ లో ఉండగా నిబంధనలకు విరుద్ధముగా యుజిసి నిబంధనలు పరిగణలోకి తీసుకున్న 65 సంవత్సరాలు దాటిన ఏ ఒక్క ఆచార్యుడు కూడా యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా పనిచేయటానికి నిబంధనలు , చట్టాలు సహకరించవు.

అటువంటిది ఆగస్టు నెల 2023 తో ఆచార్య వడ్డాది కృష్ణమోహన్ కు 65 సంవత్సరాలు కూడా నిండిపోతాయి. అయినప్పటికీ నిబంధనలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాద్ రెడ్డి అడ్డగోలుగా అతనిని రిజిస్ట్రార్ గా కొనసాగించడమే కాకుండా సెప్టెంబర్ 9వ తేదీన కాలం చెల్లిన సంతకాలతో ఎంతోమంది విద్యార్థులకు 87 88 89 మరియు 90 వ ఉమ్మడి స్నాతకోత్సవంలో డిగ్రీలు ప్రధానం చేయడం రాజ్యాంగ విరుద్ధం. గతంలో భారత న్యాయమూర్తిగా వ్యవహరించిన ప్రస్తుత ఛాన్సలర్ మరియు గవర్నర్ ఈ స్నాతకోత్సవానికి హాజరు అయ్యి డిగ్రీలు ప్రధానం చేస్తే సదరు రాజ్యాంగ వ్యతిరేకమైనటువంటి కార్యకలాపాలకు గవర్నర్ గారి ఆమోదముద్ర లభించినట్లు అవుతుంది.

కావున పై విషయాలను గమనించి వందల సంఖ్యలో అమాయకులైన విద్యార్థులకు కాలం చెల్లిన రిజిస్ట్రార్ సంతకంతో డిగ్రీలు ప్రధానం చేయడం చట్ట వ్యతిరేకం. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల వలన ఆంధ్ర యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతులకు విఘాతం కలిగించే అవకాశం ఏర్పడుతుంది. ఎంతోమంది మేధావులు ఉన్నతమైన విద్యావంతులు ఈ విశ్వవిద్యాలయానికి ఉపకులపతులుగా వ్యవహరించి యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతులను ఇనుమడించేలా చేశారు. ఆంధ్ర యూనివర్సిటీ ఉపకులపతిగా వ్యవహరిస్తున్న ఆచార్య ప్రసాదరెడ్డి తన స్వార్ధ ప్రయోజనాల కోసం ఆర్థిక ప్రయోజనాల కోసం యూనివర్సిటీ విద్యార్థుల జీవితాలతో ఆటలాడటమే కాక యూనివర్సిటీ పేరు ప్రతిష్టలను మట్టి పాలు చేస్తున్న ఇతనిని తక్షణమే రీ కాల్ చేయాలి. పదవీకాలం అయిపోయిన తర్వాత, రిజిస్ట్రార్ గా కృష్ణమోహన్ నియామకం చెల్లదని అతని నియామకం పై గౌరవ హైకోర్టులో కేసులు పెండింగ్ లో ఉన్నప్పటికీ దాదాపుగా 200 కోట్ల రూపాయల పనులపై సంతకాలు చేయడం జరిగింది. ఇది చట్ట వ్యతిరేకం మరియు నిబంధన లకు విరుద్ధం. తక్షణమే అతన్ని రిజిస్ట్రార్ గా తొలగించి కొత్త రిజిస్ట్రార్ ను నియమించి కొత్తగా అపాయింట్ అయిన రిజిస్ట్రార్ సంతకాల మీదనే డిగ్రీలు ప్రధానం చేయాలని లిఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అలుమ్ని అసోసియేషన్ డిమాండ్ చేస్తుంది. అంతవరకు కాన్వకేషన్ను వాయిదా వేయాలని, సదరు ఉమ్మడి స్నాతకోత్సవానికి గౌరవ గవర్నర్ మరియు ఆంధ్ర యూనివర్సిటీ ఛాన్సలర్ హాజరుకాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలను వ్యతిరేకించాలని, రాజ్యాంగాన్ని కాపాడాలని విన్నవించు కొనుచున్నాము.

# చంద్రబాబు అవినీతి చరిత్రను ప్రజల్లోకి తీసుకెళతాము: అమర్నాధ్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్థిక నేరాలలో అడ్డంగా దొరికిపోయినా, తాను ఇంకా నిజాయితీపరుడనంటూ చంద్రబాబు తప్పించుకు తిరుగుతున్నాడని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. సోమవారం స్థానిక సర్క్యూట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఆర్థిక నేరాలను అంకెలతో సహా ఆదాయ పన్ను శాఖ అధికారులు రుజువు చేసినా, వాటితో తనకు సంబంధం లేదని చంద్రబాబు నాయుడు బుకాయించటం విడ్డూరంగా ఉందని అన్నారు. కుట్రలు, కుతంత్రాలు, అవినీతితో నిర్మితమైన ఆయన రాజకీయ జీవితం అంతా చీకటి చరిత్ర అని అమర్నాథ్ విమర్శించారు. దేశంలోని ఏ రాజకీయ నాయకుడికి లేనన్ని అవినీతి ఆరోపణలు, కుంభకోణాలు చంద్రబాబుకే ఉన్నాయని ఆయన చెప్పారు. ఏలేరు, స్టాంపుల కుంభకోణాలలో బాబు హస్తం ఉందని అనేకసార్లు రుజువైందని ఆయన చెప్పారు. నేరుగా రాజకీయాల్లో ఎదగలేక, వెన్నుపోటు పొడిచి దొడ్డి దారిన రాజకీయంలోకి వచ్చారని ఆయన అన్నారు. నారావారిపల్లె నుంచి జూబ్లీహిల్స్ ప్యాలెస్ వరకు ఆయన ప్రతి అడుగు అవినీతి మయమేనని అమర్నాథ్ విమర్శించారు. తాను నిజాయితీపరుండని రోజు ప్రవచనాలు వల్లించే చంద్రబాబు నాయుడు 118 కోట్ల రూపాయల తన లంచావతారం గురించి ఎందుకు మాట్లాడటం లేదని అమర్నాథ్ ప్రశ్నించారు. అన్నా హజారే వారసుడునని, గాంధీజీ తమ్ముడనని చెప్పుకునే చంద్రబాబు నాయుడు తన అవినీతి ఆరోపణలపై వ్యవస్థలను మేనేజ్ చేసి స్టే తెచ్చుకున్నారని అమర్నాథ్ వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు తాజా ఆర్థిక నేరాలపై పత్రికలు టీవీ చానళ్లు అనేక కథనాలు వెల్లడిస్తున్నా, చంద్రబాబు నాయుడు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. ఐటీ శాఖ బాబు బాగోతాన్ని స్పష్టంగా వివరిస్తూ, ఆయన ఎక్కడెక్కడ నుంచి డబ్బులు ఎలా దండుకున్నాడో 46 పేజీల షోకాస్ నోటీసులో స్పష్టంగా పేర్కొందని అమర్నాథ్ చెప్తూ, దీనిపై చంద్రబాబు నాయుడు స్పందించకపోగా, తన పేరు అందులో లేదు కదా, మీరెవరు నాకు నోటీసులు ఇవ్వడానికి అంటూ ఐటీ అధికారులను అర్థం లేని ప్రశ్నలు వేస్తూ తప్పించుకుంటున్నాడని ఆయన అన్నారు. అంతేకాకుండా చంద్రబాబు నాయుడు పిఏ శ్రీనివాస్ బాబు ఆర్థిక నేరాలను స్పష్టంగా ఐటీ అధికారులకు వివరించాడని, టిట్కో ఇల్లు, హైకోర్టు నిర్మాణం సి ఆర్ డి ఏ లో చేపట్టిన నిర్మాణ పనులకు సంబంధించి డబ్బులు ఏవిధంగా తీసుకున్నారో వెల్లడించారని ఆయన తెలియజేశారు. దుబాయ్ నుంచి కూడా దినార్స్ లో 15 కోట్ల రూపాయలు వరకు చేజిక్కించుకున్నారని అమర్నాథ్ ఆరోపించారు. స్కిల్ డెవలప్మెంట్ పేరుతో చంద్రబాబు నాయుడు అధికారులను మంత్రి వర్గాన్ని తప్పుదోవ పట్టించి సుమారు 350 కోట్ల రూపాయలు కొట్టేసారని ఆయన వివరించారు.

చంద్రబాబు నాయుడు అవినీతి చరిత్రను ప్రజల్లోకి తీసుకువెళతామని, ప్రజా కోర్టులో ఆయన సమాధానం చెప్పుకోవాలని, ఆయనకు శిక్ష తప్పదని అమర్నాథ్ అన్నారు. చంద్రబాబు నాయుడు ఆర్థిక నేరాల విషయంలో ఈ.డి. జోక్యం చేసుకోవాలి అని అమర్నాథ్ డిమాండ్ చేశారు.

# గురుపూజోత్సవం

గురువుకు వందనం.

జన్మనిచ్చింది తల్లిదండ్రులైనా..

మరు జన్మను మాకు ప్రసాదించిన అక్షర బ్రహ్మ మీరు..

అక్షరాలు దిద్దిస్తూ.. మా జీవితాన్ని మలుపు తిప్పారు

ప్రశ్నలు అడుగుతూ మాకు ప్రపంచాన్ని పరిచయం చేశారు.

పరీక్షలు పెట్టీ మాలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించారు

మాలో ఒక విశాల ప్రపంచాన్ని సృష్టించి మమల్ని ఒక మహా శక్తిగా నిలిపారు.

మా ఉన్నతిని చూస్తూ మీరే ఆ స్థానంలో ఉన్నట్లు మురిసిపోతారు. ఆనందభాష్పాలతో తడిసి ముద్దయిపోతారు.

ఏ స్వార్థం లేని మహా మనిషి మీరు కరోనా వచ్చినా

లాక్ డౌన్ వచ్చినా ఆఫ్ లైన్ అయినా ఆన్‌లైన్ అయిన మీరు తిన్నా తినకపోయినా విద్యార్థులకు జ్ఞానాన్ని పంచాలనే ఆరాటమే మీలో కనిపిస్తుంది.

మొద్దు సుద్ధలను మణి మాణిక్యాలు గా చేస్తారు. పప్పు సుద్ధలకు సైతం పసిడి మెరుగుకు దిద్దుతారు. మా హితం కోరి మాకు సుభాషితాలు చెప్పారు. చంచలంగా ఉన్న మాకు ఛందస్సు నేర్పారు. గమ్యం తెలియని మాకు గణితాన్ని చెప్పారు. అజ్ఞానంతో ఉన్న మాకు విజ్ఞాన శాస్త్రం నేర్పారు. చరిత్ర అంటే తెలియని వయసుకే చరిత్ర పాఠాలు చెప్పారు.

బాధ్యతలు అంటే తెలియని మాకు బాధ్యతలు విధులు హక్కులు అంటూ పౌర శాస్త్రం నేర్పారు. అయోమయ స్థితిలో ఉన్న మాకు అర్థ శాస్త్రం చెప్పారు. సూర్య చంద్రుల గ్రహ స్థితులు వివరిస్తూ మా జీవన గతిని నిర్దేశించారు. కొత్త భాషలు నేర్పుతూ..అమ్మ భాష కమ్మదనాన్ని రుచి చూపారు. భాష ఏదైనా మత మేదైనా కుల మేదైనా మనుషులంతా ఒక్కటే మనమంతా భారతీయులం అనే సమైక్య భావాన్ని మాలో రగిలించారు.

ఇన్ని నేర్పిన మీకు గురుదక్షిణ గా మేము ఏమి ఇవ్వగలం..!!

మీరు నేర్పిన బాటలో నడుస్తూ మంచిని పెంచుతూ..పంచుతూ పది మందికి సాయపడుతూ ఉత్తమ పౌరులుగా నిలుస్తాం. అక్షర జ్ఞానం ప్రసాదించిన గురువులందరికీ పాదాభివందనం.

**డా జొన్న కూటి వెంకట ప్రమోద్ కుమార్.**

**తండ్రి ప్రసాద్ రావు, ఇంటి నెం 6-93, మెయిన్ రోడ్డు, పైడిమెట్ట , తాళ్లపూడి మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ 534341. సెల్: 9490833108**

# అధిక ధరలపై సిపిఎం ఆందోళన



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అదిక ధరలు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయాలని భవిష్యత్తులో అందోళనలు ఉద్రుతం చేస్తామని సిపిఎం జిల్లా నాయకులు వి.వి .రమణ.స్పష్టం చేశారు. సోమవారం పరవాడ తహశీల్దార్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి డిప్యూటీ తహశీల్దార్ శాంతిభూషణకి వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం రమణ మాట్లాడారు స్మార్ట్ మీటార్లు షర్ చార్జీలు పెరుతో విద్యుత్ చార్జీలు పెంచడం ప్రభుత్వ రంగసంస్థలు పబ్లిక్ సెక్టార్లు కోర్పొరెటవ్ సంస్థలకు అప్పగించడం వంటి చర్యలు దేశానికి ప్రమాదకరమన్నారు, వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేసారు,

అధిక ధరలు నిరుద్యోగ సమస్య రోజురోజుకీ పెరుగు పోతున్నాయని విటిని నియింత్రించ వలసిన పాలకులు ప్రజలపై నడ్డీ విరిచె విదంగా పెంచుకుంటూ పోతున్నాయని అగ్రహారం వ్యక్తం చేశారు పేద, మధ్యతరగతి ప్రజానీకం ధరలు కోరల్లో చిక్కుకు పోతున్నారని. మోడీ గద్దెనెక్కిన వెంటనే 450 రూపాయలున్న గ్యాస్ ఎసిలిండర్ ధర నేడు అకాశాన్ని అంటుతుందని తెలిపారు.నిరుద్యోం ఉపాధి అవకాశాలు పూర్తిగా తగ్గి పోయాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్ చార్జీలు అంతు లేకుండా పెరుగుతూనే ఉన్నాయని అన్నారు. కాయగూరల ధరలు ఊహించని విదంగా ఈ నెలలోనే 37 శాతం పెరిగాయని తెలిపారు. పప్పులు 45 శాతం పెరిగాయని తెలిపారు గతంలో కేజీ ఉల్లిపాయలు 100 రూపాయలు ఉండగా నేడు కేజీ టమోటా 200 వరకు పెరిగి కొంత తగ్గిందని. పండించిన రైతుకు మాత్రం ధర రాక టమోటాలు రోడ్లపై పారబోస్తున్నారని తెలిపారు. కందిపప్పు ధర 80 నుండి 160 రూపాయలకు పెరిగిందని మినప్పప్పు, వేరుశనగ, వంటనూనె ధరలు ఒక్క నెలలోనే 22 శాతం పెరిగాయి. పాల ధర 8 శాతం పెరిగిందని బియ్యం ధర కూడా ఒక కేజీ సన్న బియ్యం 55 నుంచి 60 రూపాయలు పెరిగింది. వేలాది టన్నుల తిండి గింజలు, పప్పు దినుసులు అక్రమంగా దాచి కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచుతున్నారని. ధరలను అదుపు చేయవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం లు బడా వ్యాపారస్తుల కొమ్ము కాస్తూ ధరలు తగ్గించే చర్యలు చేపట్టడం లేదన్నారు. పైగా గోరుచుట్టుపై రోకటి పోటులా పెరిగే ధరలకు మోడీ జిఎస్టి పోటు తోడైందని. విద్య, వైద్యం కోసం వేల రూపాయలు ఖర్చు పెట్టవలసి రావడంతో ప్రజలు అప్పుల పాలై వడ్డీ కోరల్లో చిక్కుకుపోయి, అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితి మారాలంటే యావన్మంది ప్రజానీకం ఐక్యంగా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న పన్నుల భారాలకు నిరుద్యోగ సమస్య కు వ్యతిరేకంగా భవిష్యత్తులో అందోనను ఉద్రుతం చేస్తామని స్పష్టం చేశారు, స్థానిక ఫార్మా పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి మాణిక్యం, పిడి నాయుడు, వి సన్యాసిరావు, లక్ష్మి, వి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

# వల్మిడిలో సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట చేసిన చినజీయర్ స్వామి



మహాకవి పోతనామాత్యుడి జన్మస్థలం, పాలకుర్తి సోమనాథుడి స్వస్థలం. రామాయణం రచించిన వాల్మీకి మహర్షికి జన్మనిచ్చిన పాలకుర్తి గడ్డ.. ఇప్పుడు మరో గొప్ప కార్యానికి వేదికగా మారింది. వాల్మీకి మహర్షి రామాయణం రచించిన గుట్టపై అబ్బురపరిచే రీతిలో శ్రీరాముడి ఆలయం రూపుదిద్దుకుంది. భద్రాద్రిని మించి నిర్మించిన ఈ గుడిలో త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా శ్రీసీతారామ లక్ష్మణ సమేత విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది. ఆదర్శపురుషుడు అనగానే గుర్తుకు వచ్చేది శ్రీరాముడు. బహుశా ఆ రాముడికి ఉన్నన్ని ఆలయాలు మరే దేవుడికి ఉండేవేమో. రాముడి పేరు చెప్పగానే గుర్తుకు వచ్చేది అయోధ్య, భద్రాచలం. అంతే చరిత్ర కలిగిన ఊరు వల్మిడి. ఒకప్పటి వాల్మీపురమే నేడి వల్మిడి. రాముడి నడయాడిని నేల, రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జన్మస్థలం అంటే నమ్మకం కలగకపోవచ్చు. కానీ, పురాణాతిహాసాలు, తరతరాలుగా స్థానికులు చెప్పుకునే చరిత్రకు ఈ ప్రాంతం సజీవసాక్ష్యంగా నిలుస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారం, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సంకల్పబలంతో వల్మిడి నేడు పుణ్యక్షేత్రంగా మారిపోయింది. వాల్మీకి నడయాడిన నేల ఇప్పుడు మహాఘట్టానికి ముస్తాబైంది. వల్మిడి రాములవారి గుట్టపై పునర్నిర్మించిన శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరగుతున్నాయి. సోమవారం ఉదయం త్రిదండి చినజీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్టాపన జరిగింది.

పాలకుర్తి మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది వల్మిడి గ్రామం. దీనికి రెండు వైపులా రెండు గుట్టలున్నాయి. ఒకటి మునులగుట్టు, మరొకటి రాములగుట్ట. మునుల గుట్టపై మునులు తపస్సుచేసేవారని, రాముల గుట్టపై సీతారామ లక్ష్మణులు నివసించారని ఇక్కడి వారు చెప్పుకుంటారు. నిర్మానుష్యంగా ఉండే కొండపై 163 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. అంతే కాదు పాలకుర్తి పరిసర ప్రాంతాల్లో దేవాలయాలు, పర్యాటక ప్రాంతాలను కలుపుతూ ఒక కారిడర్ అభివృద్ధి చేస్తున్నారు.

వల్మిడి ఆలయ పునర్నిర్మాణంలో పూర్తిగా బ్లాక్ గ్రానైట్ ఉపయోగించారు. యాదాద్రి దేవాలయ పునఃనిర్మాణంలో పాల్గొన్న వారే ఈ ఆలయంలో భాగస్వాములయ్యారు.

ఆలయ విగ్రహ పునః ప్రతిష్ఠాపన సందర్భంగా నాలుగు రోజుల పాటు ఉత్సవాలు, వైదిక కర్మలు నిర్వహిస్తు న్నారు. సెప్టెంబర్ 4న, సోమవారం చినజీయర్ స్వామి చేతుల మీదుగా యంత్రప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు జరిగాయి. మరో వైపు సర్వాంగ సుందరంగా ముస్తాబైన వల్మిడి ఆలయానికి తరలివచ్చే భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా బస్సులు నడిపేందుకు ఆర్టీసీ ఏర్పాటు చేసింది.

# ప్రతి గడపలోనూ సంక్షేమ ఫలాలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎప్పుడూ సంక్షేమ ఫలాలే చూడని గడపల్లో కూడా ఈరోజు ఆర్థిక సాయం అందుతుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి మాడుగుల మండలం గెమ్మెలి గ్రామ సచివాలయ పరిధిలో గెమ్మెలి, గెమ్మెలి కొత్తూరు, రామ చంద్ర పాలెం గ్రామాలలో సోమవారం పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 270 గడపలను భాగ్యలక్ష్మి గారు సందర్శించి ప్రజల సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ నాలుగున్నరేళ్ల కాలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల రూపంలో సాయాన్ని గణంకాల సహా వివరించే ప్రయత్నం చేశారు. స్థానికులు డ్రైనేజీకి సంబంధించిన కొన్ని సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వివక్ష లేని అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందిస్తూ పారదర్శకమైన పాలనను ఈ ప్రభుత్వం అందిస్తుందన్నారు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే ప్రభుత్వమే స్వయంగా వారి దగ్గరికి వచ్చి సమస్యలు పరిష్కరించి పథకాలను అందిస్తుందన్నారు. ప్రజలంతా వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నారని తాను గడపగడపకు వెళ్లిన సందర్భంగా తెలిసిందన్నారు. 2024లో మరోసారి లివైయస్ జగన్మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని భాగ్యలక్ష్మి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సీదరి కొండబాబు, వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ, మండల అధ్యక్షులు నర్మని మత్స్యకొండం నాయుడు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ నాగూర్ బాబు, జి.మాడుగుల సర్పంచ్ కిమ్ముడు రాంబాబు, లువ్వాసింగ్ ఎంపిటిసి గబ్బాడి సన్యాసి దొర, సొలభం ఎంపిటిసి కూడా చిన్నారావు, సింగర్భ సర్పంచ్ మసాడి గంగరాజు, గెమ్మెలి సచివాలయ కన్వీనర్ కిముడు గణపతి, సింగర్భ సచివాలయ కన్వీనర్ వండ్లపు సూర్య ప్రకాష్ నాయుడు, సర్పంచ్ ఎస్ మాలన్న, సీనియర్ నాయకులు వంజరి అప్పలనాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మణ్, మండల మహిళ అధ్యక్షులు నీలమ్మ, సీనియర్ నాయకులు గెమ్మెలి లక్ష్మీనాయుడు, గెమ్మిలి సింహాచలం, వార్డ్ నెంబర్ ఉగ్రంగి లక్ష్మి , మండల అధికారులు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగావకాశాలు సద్వినియోగం చేసుకోవాలి





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జాతీయ గ్రామీణ పాడేరు ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీల పిల్లలకు సీడాప్ అందిస్తున్న శిక్షణలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాల్లో స్థిర పడాలని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ పేర్కొన్నారు. మీభవిష్యత్తు మీ చేతుల్లోనే ఉందని అన్నారు. స్థానిక ఎంపిడి ఓ కార్యాలయంలో పాడేరు, హుకుంపేట, జి. మాడుగుల మండలాలకు చెందిన అభ్యర్థుల ఎంపిక కార్య క్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో వందరోజులు పనిదినాలు పూర్తి చేసిన కూలీల పిల్లలకు ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించి శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు నూరు శాతం ప్లేస్మెంట్ కల్పిస్తారని చెప్పారు. వంద రోజులు పూర్తి చేయని వారి పిల్లలకు శిక్షణ ఇస్తారని చెప్పారు. ముందుగా వంద రోజులు పూర్తి చేసిన వారికి అవకాశం కల్పిస్తారని చెప్పారు. ఉపాధి కూలీల కుటుంబాలలో పదో తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన పిల్లలకు ఉన్నతి కార్యక్రమం కింద శిక్షణ అందిస్తారని పేర్కొన్నారు. లాజిస్టిక్స్ వేర్ హౌస్ సూపర్ వైజర్లు, రిటైల్ రంగంలో శిక్షణ, ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కంప్యూటర్ హార్డ్ వేర్, కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ శిక్షణ అందిస్తారనిచెప్పారు. 18 నుండి 35 ఏళ్ల వయస్సు కలిగిన అభ్యర్థులకు శిక్షణా కాలంలో రోజుకు రూ.272 లు ఉపకార వేతనం 15 రోజులకు ఒక సారి అభ్యర్థుల ఖాతాలకు జమ చేస్తారని తెలిపారు. డబ్బై ఐదు శాతం హాజరు ఉండాలన్నారు. సమయంలో వెనక్కి రాకుండా శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, ఎస్ ఆర్ టిపి, వైస్ మేన్ పవర్ సొల్యూషన్స్, డేటా ప్రో, కైట్స్ సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. గిరిజన నిరుద్యోగ యువత ఆతృతతో శిక్షణ సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలన్నారు. 2400 మందికి శిక్షణ అందించి ప్లేస్మెంట్ కల్పించడమే లక్ష్యంగా నిర్దేశించమన్నారు.

ఈనెల 6 వ తేదీన పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు, 8వతేదీన అరకు వ్యాలీ, అనంతగిరి, డుంబ్రిగూడ 11వ తేదీన జి.కె. వీధి, చింతపల్లి, కొయ్యూరు మండలాల వెలుగు కార్యాలయంలో ఎంపిక మేళాను నిర్వహిస్తారని చెప్పారు.

ఏ మండలంలోనైనా అభ్యర్థులు హాజరు కావచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిడి జె. గిరిబాబు, ఎంపిడి ఓ, వెంకటరావు, జెడి ఎం కల్యాణి, వెలుగు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డా.పుల్లారావుకు అత్యున్నత పురస్కారం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** ఆర్థోపెడిక్ రంగంలో ఎంతో కృషి చేసి నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచిన డా.పుల్లారావుకు జీవిత సాఫల్య పురస్కారం లభించింది. సౌత్ ఇండియా ఆర్థోపెడిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా కర్నాటక రాష్ట్రం మంగళూరు మహానగరంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ఆర్థో జాతీయ సదస్సు ఘనంగా జరిగింది. 77 సంవత్సరాలు వయసు కలిగిన డా.పుల్లారావుకు దేశంలోనే పేరొందిన డా.ఎస్.శెట్టి, ఇన్స్పెక్టర్ జనరల్ చంద్రగుప్త ముఖ్యఅతిథుల చేతుల మీదుగా జీవిత సాఫల్య పురస్కారం, టర్బన్తో పాటు అరుదైన జ్ఞాపికను అందజేసారు. ఆంధ్రరాష్ట్రం నుండి ఈ సత్కారం పొందిన ఏకైక వ్యక్తి డా.పుల్లారావు కావడం విశేషం. సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో ఈ సదస్సు జరిగింది.

గతంలో డా.పుల్లారావును కాకినాడలో జరిగిన రంగరాయ మెడికల్ కాలేజి డైమండ్ జూబ్లి వేడుకలలో నాటి భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు ప్రత్యేకంగా సత్కరించారు. కాకినాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులుగా, కాకినాడ బోన్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులుగా, 30 సం.లు ప్రభుత్వ వైద్యునిగా ఎన్నో విశేషమైన సేవలందించారు.

డా.పుల్లారావు మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రా నుండి తనకు ఇంతటి గౌరవ పురస్కారం అందించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకుంటూ వైద్యరంగంలో 'ఆర్థో'కి ప్రత్యేక స్థానం ఉందని, ఈ వైద్యవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని మరింతగా ప్రజలకు సేవలందించాలన్నారు. ప్రతి రాష్ట్రం నుండి ఆర్థో వైద్యులను ఎంపిక చేసిన వారందర్ని సత్కరించడం గొప్ప విషయమన్నారు.

# 9న జాతీయ లోక్ అదాలత్

**విజయనగరం:** వివిధ సివిల్, క్రిమినల్ కేసులకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ నెల 9వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కల్యాణ్ చక్రవర్తి సోమవారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ వేదికగా మోటార్ ఏక్సిడెంట్ కేసులు, బ్యాంకు లావాదేవీలు, ఎక్సైజ్, ఫ్యామిలీ, భూమి వ్యవహారాలు, రెవెన్యూ అంశాలు, సాగు, తాగునీటి సంబంధిత తదితర సివిల్, క్రిమినల్ కేసులు పరిష్కారానికి వస్తాయని పేర్కొన్నారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవా సదన్ భవన్లో జరిగే ఈ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

### ప్రమాదమే ప్రాణాలను నిలబెట్టింది..

# బస్సును ఢీ కొట్టిన లారీ



సాధారణంగా రోడ్డు ప్రమాదాల్లో మనుషులు చనిపోవడం చూస్తూనే ఉంటాం. కానీ జరిగిన ఓ ప్రమాదం మాత్రం చాలామంది ప్రయాణికుల ప్రాణాలను కాపాడింది. బస్సులో ప్రయాణిస్తున్న వారంతా ప్రాణాలతో బయటపడడానికి కారణమైంది. ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా నరసరావుపేట మండలంలో జరిగిన ఈ ప్రమాదం వివరాలు..

శ్రీశైలం నుంచి మునుగోడు వెళుతున్న తెలంగాణ ఆర్టీసీ బస్సు బ్రేకులు ఫెయిలయ్యాయి. పెట్లూరి వారి పాలెం వద్దకు రాగానే బ్రేకులు ఫెయిలైన విషయాన్ని డ్రైవర్ గుర్తించాడు. దీంతో ప్రమాదం తప్పదని బస్సులోని ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. బస్సును ఆపేందుకు డ్రైవర్ ప్రయత్నిస్తున్న క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లింది. అదే సమయంలో నరసరావుపేట నుంచి వస్తున్న నవత ట్రాన్స్ పోర్ట్ లారీ ఈ బస్సును ఢీ కొట్టింది. దీంతో బస్సు అక్కడికక్కడే ఆగిపోయింది.

లారీ ఢీ కొట్టకుంటే బస్సు వేగంగా దూసుకెళ్లి ఏ చెట్టును ఢీ కొట్టినా భారీ ప్రమాదమే జరిగి ఉండేదని ప్రయాణికులు చెప్పారు. ట్రాన్స్ పోర్ట్ లారీ రూపంలో భగవంతుడే తమను కాపాడాడని అంటున్నారు. ఈ ప్రమాదంలో లారీ ముందు భాగం కొంత దెబ్బతినడం మినహా ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని చెప్పారు.

### కాకినాడలోని ఎస్.ఆర్.ఎమ్.టీ ఐనాక్స్ మాల్‌లో షో ప్రీ-లాంచ్

## హీరో విశ్వక్ సేన్ "ఫ్యామిలీ ధమాకా"



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** డైనమిక్ హీరో విశ్వక్ సేన్ హోస్ట్‌గా రాబోతున్న కొత్త షో "ఫ్యామిలీ ధమాకా" ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన లాంచ్‌ని ప్రకటించినందుకు ఆహా థ్రిల్‌గా ఉంది. ఇది ఓటిటి ప్రపంచంలోకి విశ్వక్ సేన్ యొక్క తొలి షో కావడం, వీక్షకులకు తాజా మరియు ఉత్తేజకరమైన అనుభవాన్ని అందిస్తుంది."ఫ్యామిలీ ధమాకా" సెప్టెంబర్ 8న రాత్రి 8 గంటలకు ప్రీమియర్ ప్రారంభం అవుతుంది. ఇది ప్రేక్షకులకు మరియు కుటుంబ మొత్తానికి వినోదాన్ని అందిస్తుంది. అయితే, ఆహా గోల్డ్ సబ్‌స్క్రైబర్‌లు సెప్టెంబరు 7న మొదటి ఎపిసోడ్‌ని ఆస్వాదించే ప్రత్యేకత ఉంటుంది. ఆహా గోల్డ్, కేవలం రూ. 899కి అందుబాటులో ఉంది, 4K డాల్బీ ఆడియో, యాడ్-ఫ్రీ స్ట్రీమింగ్ మరియు తెలుగు మరియు తమిళ ప్లాట్‌ఫారమ్‌లకు ఒక సంవత్సరం యాక్సెస్ పొందే అవకాషాన్ని అందిస్తుంది.కాకినాడలోని SRMT INOX మాల్‌లో జరిగిన ఆహ్లాదకరమైన ప్రీ-లాంచ్ ఈవెంట్‌లో, ఆహా కాకినాడలోని కుటుంబాలతో కలిసి ఫ్యామిలీ ధమాకా యొక్క ఉత్తేజకరమైన గేమ్‌లో పాల్గొన్నారు, ఆ తర్వాత షో యొక్క ఆకట్టుకునే థీమ్ సాంగ్‌తో కూడిన వైబ్రెంట్ వేడుక. ఈవెంట్ అద్భుతమైన విజయాన్ని సాధించింది మరియు రాబోయే వాటికి వేదికగా నిలిచింది అని నిర్వాహకులు తెలిపారు.

# మరింత మెరుగ్గా సమస్యల పరిష్కారం



**విజయనగరం:** జగనన్నకి చెబుదాం (జేకెసి) కార్యక్రమానికి వచ్చే వినతులను మరింత మెరుగ్గా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. శత శాతం సంతృప్తి పరచడం లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖల వారీగా జేకెసి పెండింగ్ వినతులపై సమీక్షించారు. ప్రతీ సమస్యను విభిన్నంగా ఆలోచించి పరిష్కరించాలని సూచించారు. నిర్ణీత కాలవ్యవదిలోగా సమస్యలు పరిష్కరించాలని, గడువు దాటనివ్వవద్దని స్పష్టం చేశారు. మొదటిసారే సమస్యను పరిష్కరించాలని, రీ ఓపెన్ కి అవకాశం ఇవ్వవద్దని అన్నారు. జిల్లాలో సంతృప్త స్థాయిని మరింత మెరుగు పరచాలని సూచించారు. అత్యుత్తమంగా పరిష్కరించిన సామాజిక, దీర్ఘ కాలిక సమస్యల వివరాలను అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**జెకెసికి 157 వినతులు**

కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి మొత్తం 157 వినతులు అందాయి. ఎప్పటిలాగే అత్యధికంగా రెవిన్యూ కి సంభందించి 122 వినతులు వచ్చాయి. ఇవి కాకుండా, విద్యుత్ శాఖకు సంభందించి 3, వైద్యారోగ్య శాఖకు సంభందించి 1, పంచాయితీ శాఖకు 10, మున్సిపాల్టీలకు 11, డిఆర్డిఎ కి సంభందించి 5, సచివాలయాలకు 23, డిసిహెచ్ఎస్ కు 1, హౌసింగ్ కి 11 వినతులు అందాయి. వాటిని పరిశీలించి, పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డియార్వో ఎం.గణపతి రావు, ఆర్డీవో ఎంవి సూర్యకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, సుదర్శన దొర, పద్మలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వైద్యుల నివాస గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి చేయండి



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** వైద్యాధికారుల నివాస గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్ ఆదేశించారు. రూ.1.కోటి 50 లక్షల న ఓ జి ఐ ఎ నిధులతో స్థానిక మలేరియా కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న వైద్యాధికారుల నివాస భవన నిర్మాణపు పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని సూచించారు. ప్రవేశ మార్గం,పార్కింగ్, మరుగు దొడ్ల సెప్టిక్ ట్యాంకు నిర్మాణాలపై పలు సూచనలు చేసారు. వేగంగా పూర్తి చేసి వినియోగం లోకి తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డి వి ఆర్ ఎం.రాజు, డి. ఇ. అనుదీప్ , ఎ ఇ, దేముళ్ల తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపు, పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కసింకోట, ఎలమంచిలి మండలాల్లో పర్యటించి సచివాలయాలు, అంగన్వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల తనిఖీ చేశారు. ఓట్ల తొలగింపులో ఖచ్చితత్వంపై తగిన పత్రాలను, వ్యక్తి మరణానికి సంబంధించి మరణ ధ్రువ పత్రం, పంచనామా మొదలైన విషయాలను పరిశీలించారు. ముందుగా కసింకోట మండలం పేరంటాలపల్లి గ్రామంలో తొలగించిన ఓట్లను తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చాలా బాగుందని ప్రశంసించారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులను ప్రశ్నలు అడిగారు లెక్కలను చేయమని చెప్పారు. వారి సమాధానాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. బడి బయట ఉన్న పిల్లలందరినీ బడిలో చేరుస్తున్నారా లేదా అని అడిగి 5సం. నుండి 18 సం.ల బాల బాలికలందరి గురించి గ్రోత్ ఎన్రోల్మెంట్ రేషియో సరి చూశారు. అనంతరం ఎలమంచిలి మండలం కొక్కిరాపల్లి గ్రామాన్ని సందర్శించి ఓట్ల తొలగింపు పరిలించారు. ఈ పర్యటనలో అనకాపల్లి నియోజకవర్గ ఆర్.వో. ఆర్డీఓ ఎ. చిన్ని కృష్ణ, ఎలమంచిలి ఆర్వో ఎస్ డి సి కే.జ్ఞాన వేణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల సీట్లు అమ్మకానికి పెట్టడం అన్యాయం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కాలేజీల ఎంబిబిఎస్ సీట్లను అమ్మకానికి పెట్టడం అన్యాయమని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసింది. బీసీల సమస్యలపై బీసీ నేతలు జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు అయిన మెడికల్ కాలేజీలోని సీట్లను కూడా ప్రభుత్వం అమ్మకాన్ని పెడుతూ తీసుకున్న నిర్ణయం దుర్మార్గం అని అన్నారు. కన్వీనర్ కోటాలో 50 శాతం సీట్లు 35% సీట్లు సెల్ఫ్ ఫైనాన్సింగ్ విధానంలోనూ 15 శాతం ఎన్నారై కోటలో భర్తీ చేయడానికి సిద్ధపడ్డం బాధాకరమన్నారు .ఈ నిర్ణయంతో అధికంగా నష్టపోయేది బడుగు బలహీన వర్గాలే ప్రభుత్వ నిర్ణయంతో ఎస్సీ విద్యార్థులు 48 సీట్లు ఎస్టీ విద్యార్థులకు 19 బీసీ విద్యార్థులు 93 సీట్లు నష్టపోతారన్నారు 160 సీట్లు బడుగు బలహీన వర్గాలకు దూరం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు .పేద బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ ప్రకారం దక్కాల్సిన సీట్లను అమ్ముకోవడం వారి జీవితాలను అమ్మకానికి పెట్టడం అనేది గుర్తించాలి బడుగు బలహీన వర్గాలకు దామాష ప్రకారం సీట్లు పొందేలా చూడాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, భీమర శెట్టి శ్రీనివాసరావు,కార్యనిర్వాహక కార్యదర్శి కాశిరెడ్డి ప్రసాద్ బీసీ సెల్ జిల్లా నాయకులు గింజల లక్ష్మణరావు, గుర్రం నూకరాజు సబ్బి శ్రీనివాసరావు, దాడి శ్రీనివాసరావు, ఆర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర ధరలు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో తహాశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువుల ధరలు, పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి మరీ ధరలు పెంచిన సామాన్య, మధ్యతరగతి ప్రజలు నడ్డి విరుస్తున్నారు అని తెలిపారు.వెంటనే కానీ పెంచిన నిత్యావసర వస్తువులు తగ్గించక పోయినా, పెంచిన విద్యుత్ చార్జీలు ధరలు రద్దు చేయకపోయినా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు అనకాపల్లి జిల్లా ను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు వ్యవసాయక తరుణం దాటి పోతున్నా జిల్లాలో 30 శాతం కూడా. వరి నాట్లు వేయడం అవ్వలేదని తెలిపారు, వర్షాలు సక్రమంగా పడకపోవడం వలన వరి నారు మొత్తం ఎండిపోయాయని తెలిపారు వెంటనే రెవెన్యూ, వ్యవసాయ అధికారులు గ్రామాలలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రత్యామ్నాయ పంటలు పండించే విధంగా రైతు లను ప్రోత్సాహించాలి,తగిన విత్తనాలు రైతులకు ఉచితంగా విత్తనాలు సరఫరా చేయాలని కోరారు.బ్యాంకు రుణాలు మాఫీ చేయాలని, రైతులకు, కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని కోరారు. పేదలు సాగు చేసుకుంటున్న సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు ఈకార్యక్రమంలో నాయకులు ఎం.మహేష్ బాబు, వి.అప్పారావు, ఎ. అప్పలరాజు, ఆర్.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెరుగుదలకు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర కమిటీ తెలుపు మేరకు సిపిఎం పార్టీ జగదాంబ జోన్, విద్యుత్ చార్జీలు పంపుదలకు వ్యతిరేకంగా స్థానిక ఎమ్మార్వో ఆఫీస్ వద్ద M.Subbarao ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు.

సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై రాజు మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువులు ధరల విపరీతంగా పెరిగిపోయి ప్రజల జీవితాలపై మోయలేని భారం పడి బాధపడుతుంటే జగన్మోహన్ రెడ్డి గారు వేసిన అధిక విద్యుత్తు చార్జీలు ప్రజల ఆర్థిక పరిస్థితిని దిగజార్చింది. జగన్మోహన్ రెడ్డి గారు ప్రజల మన్ననలు ఉన్నాయని భ్రమలో ఉన్నారు వాస్తవానికి జగన్మోహన్ రెడ్డి పైన తీవ్ర వ్యతిరేకత ఉందని మోడీ చేస్తున్న మదనస్తపు పనులకు కొమ్ముకాసే ఒక నికృష్ట సీఎంగా మిగిలిపోయారని ప్రజలపై భారాలు ఆపకపోతే భారీ మూల్యం తప్పదని అమరావతి మరో బషీర్బాగ్ కాక తప్పదని హెచ్చరించారు.

ఐద్వా నాయకురాలు కే మనీ మాట్లాడుతూ పెంచిన విద్యుత్ బారాలు నిత్యవసర వస్తువుల ధరలు మహిళలతో పరాభవం తప్పదని ఈ భారం పురుషులకంటే మహిళలకు ఎక్కువ భాదిస్తుందని దీన్ని విడనాడకపోతే మహిళలు తాలూకా ఆగ్రహానికి గురికాక తప్పదని మోడీ జగన్లో చేసిన పాపం వారికి ఓట్లు వేసిన వారికి కూడా తగులుతుందని శాపనార్థాలు పెట్టారు.

జీవీఎంసీ నాయకులు నూకరాజు గారు మాట్లాడుతూ ధరలు పెరుగుతూ ఉంటే జీతాలు కూడా పెరగాలని ఇంగిత జ్ఞానం లేని ప్రభుత్వాలు పాలించినంత వరకు ప్రజల జీవితాలు మారని తెలియజేశారు డివైఎఫ్ఐ నాయకులు సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరలు పెరుగుతూ ఉంటే ఇంకోపక్క విద్యుత్ చార్జీలు పెంచితే ఇది యువత యొక్క తల్లిదండ్రులు ఆర్థిక భారం పడి యువత తప్పుదారి పట్టించే ప్రమాదం ఉందని జగన్మోహన్ రెడ్డి చెప్పిన జాబ్ క్యాలెండర్, మోడీ చెప్పిన సమక్షారానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఎక్కడికి వెళ్లాయని భారతదేశం యొక్క యువశక్తిని వాడుకోలేని నీచమైన ప్రభుత్వాలు ఉన్నంతకాలం భారతదేశం బాగుపడే అవకాశం లేదని తెలియజేశారు.

సి ఐ టి యు జగదాంబ జోన్ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ వీటితోపాటు మనకు తెలియకుండానే వైద్యం విద్య పైన విపరీతంగా ఖర్చులు పెరిగిపోతున్నాయని అది ప్రజలకు మోయలేని భారం అని, అలాగే ప్రపంచంలో 50 శాతం పేదవారు భారతదేశంలోనే ఉన్నారని ఈ పరిస్థితిని అధిగమించాలి అంటే బిజెపి వైసిపి ప్రభుత్వాలు కార్పొరేట్ సేవల్లో కాదని ప్రజల సేవలోనే ఉండాలని కొనుగోలు శక్తి పెంచాలని కార్పొరేట్లకు దాసోహం అయ్యే చట్టాల్ని ఇప్పటికైనా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అనంతరం జీవీఎంసీ నాయకులు ఈశ్వర్ రావు కార్యక్రమాన్ని ముగించారు

ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కే నర్సింగరావు, ఐద్వా నాయకులు అన్నపూర్ణ హాకర్స్ యూనియన్ నాయకులు మదీన్ పెద్ద మొత్తంలో జీవీఎంసీ కార్యకర్తలు సులబ్ వర్కర్స్ నాయకులు సేఫ్ ప్యాకర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి

సోమవారం స్పందనకు 270 అర్జీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్పందన కార్యక్రమంలో దాకలయ్యే దరఖాస్తులు ఫిర్యాదులకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టణ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అర్జీదారులు అడిగిన విషయాల ను స్పష్టంగా వివరంగా తెలియజేయాలన్నారు. ఈరోజు స్పందన కార్యక్రమానికి 270 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్ డిఆర్ఓ ఎస్.డి.అనిత అర్జీలు స్వీకరించారు.

## మెగా రక్తదాన శిబిరం ద్వారా 100 యూనిట్ల రక్తం సేకరణ



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 2 వ తేదీన జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా జనసేన సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమ్మ బ్లడ్ బ్యాంక్ విశాఖపట్నం వారిచే ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో భాగంగా 100యూనిట్ల రక్తంను సేకరించినట్లు యలమంచిలి జనసేన పార్టీ సీనియర్ నాయకులు, సమన్వయకర్త కొఠారు నరేష్ సోమవారం నాడు తెలిపారు.ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపాలిటీ, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 101 మంది పాల్గొని రక్త దానం చేసినట్లు ఆయన తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీని మరింతగా బలోపేతం చేసి నియోజకవర్గ ఇంచార్జ్ సుందరపు విజయ్ కుమార్ ని ఎమ్మెల్యేగా గెలిపించే విధంగా ప్రతీ ఒక్కరం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళదామని సూచించారు.

## 9న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 9న జరగబోవు జాతీయ లోకాదాలత్ ను విజయవంతం చేయాలని,కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్ తమ కేసులని త్వరితగతిన పరిష్కరించాలని మండల న్యాయసేవాధికార సంస్థ అధికారి ఎ. సాయికుమారి సోమవారం నాడు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్ లో ఉన్న రాజీ పడే సివిల్,క్రిమినల్,కుటుంబ తగాదా కేసులు, ప్రిలిటిగేషన్, బ్యాంక్, టెలిఫోన్ బకాయిలు,ఇంటి పన్నుల బకాయి కేసులు చట్ట పరిధిలో రాజీ చేసుకోవచ్చని, కోర్టులో కట్టిన కోర్టు ఫీజు తిరిగి తీసుకునే అవకాశం ఒక్క లోక్ అదాలత్కి మాత్రమే ఉందన్నారు. కోర్టు కేసుల్లో రాజీ మార్గమే రాజ మార్గమని,దీని వలన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు.

## నవంబర్ 29 నుండి డిసెంబర్ 8 వరకు కోటి కుంకుమార్చన



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక అగ్గి మర్రి చెట్టు వీధి లో శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి మహోత్సవ సందర్భంగా అగ్గి మర్రి చెట్టు అనకాపల్లి సేవా సదన్ , మహిళలు రెయిన్బో యూత్ ప్రోత్సాహంతో శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవారి వ్యవస్థాపకులు అధ్యక్షులు కొణతాల కారు బాబు నేతృత్వంలో కోటి కుంకుమార్చన కార్యక్రమానికి సోమవారం ఉదయం అమ్మవారి స్వామి వారి వేదిక వద్ద కోటి కుంకుమార్చన టిక్కెట్ల విక్రయ కార్యక్రమాన్ని ప్రారంభించారు . కోటి కుంకుమార్చన కార్యక్రమం నవంబర్ 29వ తేదీ నుండి డిసెంబర్ 8వ తేదీ వరకు జరుగుతాయని, కుంకుమార్చనలో పాల్గొన్న దంపతులకు అన్న సమారాధన భక్తుల ఆర్థిక సహకారంతో ప్రతిరోజు 250 మందికి ఏర్పాటు చేస్తున్నామని, డిసెంబర్ 9వ తేదీన పదివేల మందికి శ్రీ గౌరీ పరమేశ్వరి అమ్మవార్ల అన్న సమారాధన ఆర్గనైజర్ కాండ్రేగుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పదివేల మందికి భక్తుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేస్తున్నామని, డిసెంబర్ 10వ తేదీన వేలాదిమంది ముత్తైదువులకు పసుపు కుంకుమ పంపిణీ చేస్తున్నామని దానికి ఆర్థిక సహాయం మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ విజయమ్మ దంపతులు 999 కేజీలు పసుపు కుంకుమ అందిస్తున్నారని కారు బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కాండ్రేగుల వెంకట సత్యనారాయణ కాండ్రేగుల సత్యనారాయణ ఎస్ఎఫ్ఐ బుద్ధ వీరు నాయుడు దాడి రామారావు నాయుడు కాండ్రేగుల తేజ బొడ్డేడ అప్పారావు కొణతాల నాగేశ్వరరావు పిలా శ్రీనివాసరావు బుద్ధ నూకరాజు అడారి హరినాథ్ కాండ్రేగుల నూక రామలింగ స్వామి కాండ్రేగుల ఆదిబాబు బొడ్డేడ దుర్గ లక్ష్మి కాండ్రేగుల అచ్యుతాంబ ఆడారి నాగమణి పీలా రూప బిసెట్టి భాను తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు విభిన్న ప్రతిభావంతులకు బ్యాక్ లాగ్ ఉద్యోగాలు



**విజయనగరం:** విభిన్న ప్రతిభావంతుల (దివ్యాంగులు) బ్యాక్ లాగ్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో భాగంగా, ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురికి క్లాస్ -4 (గ్రూప్ 4) ఉద్యోగాలు లభించాయి. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలోని టాస్క్ ఫోర్స్ కమిటీ ఈ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేసింది. అంధుల విభాగంలో నైట్ వాచ్మేన్ గా ఎంపికైన సిర్లు చిన్నారావు ను జిల్లా పరిషత్ కు, శారీరక ప్రతిభావంతులు విభాగంలో ఆఫీస్ సబార్డినేట్ గా ఎంపికైన చింతపల్లి రమణ ను విద్యాశాఖకు, ఏ ఎన్ ఎం గా ఎంపికైన గంటల ఈశ్వరమ్మ ను ఆయుష్ శాఖకు కేటాయించారు. వారికి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం స్పందన కార్యక్రమంలో ఉత్తర్వు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఎం.గణపతిరావు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయో వృద్ధుల సంక్షేమాధికారి జివిబి జగదీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

